http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 9 డిసెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




## మహిళా సంక్షేమం కోసం

# ఉచిత బస్సు ప్రయాణం



- 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్
- 25 లక్షల మంది రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ
- రూ.21వేల కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ
- ఎంఎస్పీ కంటే ఎక్కువ ఉన్న సన్న బియ్యం క్వింటాకు రూ.500 బోనస్
- రైతులకు 24/7 ఉచిత విద్యుత్
- ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు..

హైదరాబాద్

ఏడాది పాలనలో రుణమాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ ప్రజల సహకారంతోనే ఇదంతా సాధ్యమైందని ఆయన అన్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. ప్రజాపాలన మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన పలు అంశాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. మరోవైపు ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు వేడుకలు మూడ్రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతున్న విషయం తెలిసిందే. "తెలంగాణ ప్రజలందరి నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నేను నా ప్రజలతో కొన్ని విషయాలు పంచుకోవాలని అనుకుంటున్నా. ఈ మొదటి సంవత్సరంలో వ్యవసాయ రుణాల మాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో మీ ప్రభుత్వం రికార్డు సృష్టించింది. మన రాష్ట్ర మహిళా సంక్షేమ పథకాలు, కులగణన, పర్యావరణ కేంద్రీకృత పట్టణాభివృద్ధి విధానాలను పక్క రాష్ట్రాలు సైతం అనుకరిస్తున్నాయి. నేను మీ ప్రభుత్వం - మిగతా3లో



# ధరణి పోర్టల్ రద్దు

- మంత్రి పొంగులేటి కీలక ప్రకటన
- త్వరలో ఆర్ఓఆర్ చట్టం తీసుకువస్తాం
- క్టోబర్ నెలకాఖరులోగా అమల్లోకి
- ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించాం
- పూర్తయిన ఇళ్లను దసరా లోపు పేద ప్రజలకు అందజేస్తాం
- ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4వేల ఇళ్లు మంజూరు
- రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలకు స్మార్ట్ కార్డుతో అనుసంధానం చేస్తాం

హైదరాబాద్

ధరణి పోర్టల్, లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేసి త్వరలో ఆర్ఓఆర్ చట్టం తీసుకువస్తామన్నారు. అక్టోబర్ నెలకాఖరులోగా అమల్లోకి తెస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించామని, ప్రజల అభిప్రాయాలను కూడా - మిగతా3లో



## అప్పుడు ఇరిగేషన్..
## ఇప్పుడు ఇరిటేషన్

- కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యంగా మారింది
- స్కూళ్ల ముందు పోలీస్ పికెట్ల గురించి ఏనాడైనా విన్నామా
- రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నిర్బంధాలు కొనసాగుతున్నాయి
- 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరుతో బీఆర్ఎస్ ఛార్జిషీట్‌ను విడుదల
- మాకు ఆయన ఫ్రస్ట్రేషన్ అర్థమవుతోంది..

## తెలంగాణ తల్లి విగ్రహం

# మార్పు మూర్ఖత్వం

- కాంగ్రెస్‌పై మండిపడ్డ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభ సమావేశాలకు హాజరుకావాలి
- అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వమని.. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? అంటూ బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో.. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన ఆదివారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. - మిగతా3లో



## ప్రతిపక్షాలు ప్రజాతీర్పును
## స్వాగతించాలి

- డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే
- ఓడినప్పుడల్లా ఈవీఎంలను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారింది
- మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజారిటీని ప్రతిపక్షాలు స్వాగతించాలి
- గడిచిన రెండేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశాం
- ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాం

# వస్తే గౌరవం పెరుగుతోంది.. లేకుంటే..



- తెలంగాణ అంటే దొరలు, దొరసానులు కాదు
- రజాకార్లపై తిరుగుబాటు చేసిన సాధారణ మహిళలు
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని సాధారణ మహిళ రూపంలో తయారు చేశాం
- కిషన్‌రెడ్డికి తెలంగాణకు సంబంధం లేదు..
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కల సాకరం చేసిన తల్లి సోనియా గాంధీ జన్మదినం రేపు అంటే.. డిసెంబర్ 9వ తేదీ అని.. ఈ నేపథ్యంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఏర్పాట్లను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ అంటే దొరలు, దొరసానులు కాదన్నారు. రజాకార్లపై తిరుగుబాటు చేసిన సాధారణ మహిళలని ఆయన తెలిపారు. వారి చరిత్ర తెలంగాణలో ఉందని ఆయన వివరించారు. ఆ క్రమంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సాధారణ మహిళ రూపంలో తయారు చేశామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. అయితే తెలంగాణ తల్లి ఆవిష్కరణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వస్తే.. ఆయన గౌరవం పెరుగుతోందని.. ఆయన - మిగతా3లో



## ఆ చార్జిషీట్‌ను
## రిప్రజెంటేషన్‌గా భావిస్తున్నాం

- తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి
- విమర్శిస్తూ చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు
- ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విమర్శిస్తున్నారన్న పొన్నం
- చార్జిషీట్ లో ప్రజా అంశాలుంటే పరిశీలిస్తామని వెల్లడి



## యాంటీ డ్రోన్ విభాగంతో శత్రు దుర్భేద్యంగా సరిహద్దులు

- డ్రోన్ల అనుమానాస్పద కదలికలు భద్రతా దళాలకు సవాళ్లు విసురుతున్నందున దీనిని సమర్థవంగా ప్రభుత్వం ఎదుర్కొంటుంది
- సరిహద్దుల్లో భద్రతను పెంచేందుకు సమగ్ర డ్రోన్ నిరోధక విభాగాన్ని త్వరలోనే ఏర్పాటు
- ఇండియా-బంగ్లాదేశ్, ఇండియా-పాకస్థాన్ సరిహద్దులను శత్రుదుర్భేద్యం చేసేందుకు సీబీబీఎంఎస్ పురోగతిలో ఉంది
- వీవీపీను దేశంలోని అన్ని సరిహద్దు పల్లెలకు విస్తరిస్తాం

# రైతుల 'ఛలో ఢిల్లీ' ఉద్రిక్తం..
# లాఠీ చార్జ్, టియర్‌గ్యాస్ ప్రయోగం

**ఢిల్లీ వైపు కొనసాగుతున్న రైతుల నిరసన..**
**మళ్లీ అడ్డుకుంటున్న పోలీసులు**

రైతుల 'ఢిల్లీ చలో ఆందోళన కార్యక్రమం ఉద్రిక్తంగా మారిం ది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంజా బ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు బార్డర్ నుంచి ర్యాలీగా ఢిల్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. లాఠీ చార్జ్ చేశారు. అయితే తమ ఢిల్లీ ఛలో యాత్రకు ముందే పోలీసుల అనుమతి తీసుకున్నామని, ముందుగా అనుమతి ఇచ్చి, ఇప్పుడు అడ్డుకుంటున్నారని రైతు లు ఆరోపిస్తున్నారు. కాగా ఢిల్లీ ఛలో ర్యాలీలో భాగంగా ఢిలీ లోకి 101 మంది రైతులం వస్తామని అనుమతి తీసుకున్నార ని, ఆ 101 మంది జాబితా ప్రకారం అనుమతి ఉన్న రైతులనే లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెబుతున్నారు. అంద రూ గుంపుగా వస్తే అనుమతించేది లేదని తెగేసి చెప్పారు.

**డిమాండ్లు ఇవే**

హర్యానా భద్రతా సిబ్బంది టియర్ గ్యాస్ షెల్స్ కారణంగా 16 మంది రైతులు గాయపడ్డారని రైతు నేతలు పేర్కొన్నారు. వారిలో ఒకరు వినికిడి శక్తి కోల్పోయారని అన్నారు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత, రైతు రుణమాఫీ, రైతులకు, రైతు కులీలకు పెన్షన్లు, విద్యుత్ చార్జీల పెంపు నిలుపుదల వంటి డిమాండ్లను రైతులు కోరుతున్నారు. దీంతోపాటు భూసేకరణ చట్టంలో మార్పులు, 2021 లఖీమ్ పూర్ ఖేరి ఘటనలో మృతి చెందిన రైతులకు పరిహారం ఇవ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో తమ సమస్యల పరిష్కారానికి చర్చలు ప్రారంభించాలని రైతు నేతలు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు.

**కేంద్రం స్పందించదా..**



పంజాబ్ భగవంత్ మాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కయ్యిందని ఈ సందర్భంగా రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ అన్నారు. ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్ రావాలని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. మరోవైపు కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టిన నిరసన 300వ రోజుకు చేరింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఇంకా చర్చలకు సిద్ధంగా లేదని పంధేర్ వెల్లడించారు. రైతుల నిరసన నేపథ్యంలో శంభు సరిహద్దు, %చీఎ% 44 వద్ద హర్యానా, పంజాబ్ పోలీసులు అదనపు బలగాలను మోహరించారు.

**ఇనుప బారిగేట్ల ఏర్పాటు**

దీంతోపాటు అంబాల జిల్లాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 విధించారు. 101 మంది రైతుల బృందం ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఢిల్లీ వైపు పాదయాత్రను ప్రారంభించింది. శంభు సరిహద్దు వద్ద రైతులను అడ్డుకునేందుకు కాంక్రీట్ దిమ్మలు, ఇనుప బారిగేట్లను ఇప్పటికే ఏర్పాటు చేయించారు. ఢిల్లీ వైపు నిరసనకు అనుమతి లేకపోవడంతో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం మొదలై, క్రమంగా టియర్ గ్యాస్ ప్రయోగించే స్థాయికి చేరుకుంది. ఈ పరిస్థితి క్రమంగా పెరుగుతోంది.

# సీఎంను కలిసిన విపక్ష నేతలు..
# ఆ పదవి తమకు కేటాయించాలని విజ్ఞప్తి

**ముంబై:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ను విపక్ష 'మహా వికాస్ అఘాడి' నేతలు ఆదివారంనాడు కలిసారు. విపక్ష కూటమిలోని పార్టీల్లో ఒకరికి డిప్యూటీ స్పీకర్ పోస్ట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు విపక్షం సహకరిస్తుందని, ప్రోటోకాల్ ప్రకారం తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని సీఎంను వారు కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన ఎంవీఏ ప్రతినిధి బృందానికి శివసేన (యూబీటీ) నేత భాస్కర్ జాదవ్ నాయకత్వం వహించారు. మరోవైపు, శనివారంనాడు ప్రారంభమైన మహారాష్ట్ర అసెంబ్లీ మూడు రోజుల ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సహా 171 మంది ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఈవీఏంల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ ప్రమాణస్వీకారాన్ని 'మహా వికాస్ అఘాడి' నేతలు బహిష్కరించారు. ఎన్నికల్లో వెలువడిన ఫలితాలు ప్రజాతీర్పే అయితే ప్రజలు సంబరాలు చేసుకునే వారని, ప్రజలు ఎక్కడా అలాంటి సంబరాలు చేసుకోవడం లేదని విపక్ష నిర్ణయంపై శివసేన యూబీటీ నేత ఆదిత్య థాకరే వివరణ ఇచ్చారు. కాగా, ప్రమాణస్వీకారాన్ని ఎంవీఏ బహిష్కరించడాన్ని ఎన్సీపీ



నేత ఛగన్ భుజ్‌బల్ విమర్శించారు. సభలో ప్రమాణస్వీకారం చేసినప్పుడే సభా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పాల్గొనగలుగుతారని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక డిసెంబర్ 9న జరుగనుంది.

## బీజేపీ తీరు దేశాన్ని ఇబ్బందుల్లో పడేసేలా ఉంది : శశిథరూర్



అమెరికా ప్రధాని మోదీని, వ్యాపారవేత్త గౌతమ్ అదానీని లక్ష్యంగా చేసుకుని భారత్‌ను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ స్పందించారు. అమెరికాపై బీజేపీ చేసిన ఆరోపణలు ఆ పార్టీ నేతల కుటిల మనస్తత్వాలను తెలియజేస్తున్నాయని ఆయన విమర్శించారు. బీజేపీ ప్రవర్తన భారత్‌కు ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉందన్నారు. బీజేపీకి ప్రజాస్వామ్యం, దౌత్యం అంటే ఏమిటో అర్థం కావడంలేదనే సంగతి స్పష్టమవుతోందని, వారు పూర్తిగా చిల్లర రాజకీయాల్లో కూరుకుపోయారని శశిథరూర్ మండిపడ్డారు. బీజేపీ నేతల దగ్గర ఇతర దేశాలతో సత్సంబంధాలను కొనసాగించే లక్షణాలు లేవని విమర్శించారు. బీజేపీ నేతలు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని, కీలక దేశాలతో బీజేపీ అనుసరిస్తున్న వైఖరి మన దేశానికి ఇబ్బందికరమని చెప్పారు. భారత దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు అమెరికాలోని కొన్ని శక్తులు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీతో కుమ్మక్కయ్యాయని ఇటీవల బీజేపీ ఆరోపించింది. దీనిపై అమెరికా రాయబార కార్యాలయం స్పందిస్తూ.. బీజేపీ నుంచి ఇలాంటి ఆరోపణలు రావడం శోచనీయమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా మీడియా స్వేచ్ఛగా తమ దేశం మారుపేరుగా ఉందని తెలిపింది.

# ఎన్నికల ఫలితాలపై
# ప్రజలు ఆనందంగా లేరు

**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రజలు ఆనందంగా లేరంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన ఎన్సీపీ (ఎస్పీ) నేత శరద్ పవార్ షోలాపూర్ జిల్లా మర్కద్వాడి గ్రామంలో ఆదివారం పర్యటించారు. అక్కడ జరిగిన ఈవీఎం వ్యతిరేక నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మల్షిరాస్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఓ చిన్న గ్రామం మర్కద్వాడి. ఇటీవల వెలువడిన ఫలితాలపై ఆ గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు ఈవీఎంల విశ్వసనీయతపై అనుమానాలు వ్యక్తం చేశారు. బ్యాలెట్ ద్వారా మాక్ రీ-పోల్‌కు ప్లాన్ చేయడంతో పోలీసులు వారిని అడ్డుకుని పలువురిపై కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శరద్ పవార్ ఆ గ్రామంలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. "ఇక్కడకు వచ్చేముందు నాకు ఒక సమాచారం తెలిసింది. ఎన్నికల ఫలితాలను విశ్వసించకపోవడంతో బ్యాలెట్ ద్వారా ఎన్నికల నిర్వహించాలని ఇక్కడి ప్రజలు కోరుకోవడంపై పలువురిపై కేసులు పెట్టినట్టు తెలిసింది. ఇది చాలా ఆశ్చర్యకరంగా ఉంది. మీ ఫిర్యాదులు ఏమిటో నాకు ఇవ్వండి. దానిని ఎలక్షన్ కమిషన్ దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తాం. ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఒక తీర్మానం తీసుకువస్తాం" అని మర్కద్వాడి గ్రామస్థులను ఉద్దేశించి పవార్ తెలిపారు. అమెరికా, ఇగ్లాండ్, పలు యూరోపియన్ దేశాల్లో ఎన్నికలను ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తున్నప్పుడు, యావత్ ప్రపంచం బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరుపుతున్నప్పుడు మనం ఎందుకు ఆ విధంగా చేయకూడదని పవార్ ప్రశ్నించారు.



**మండిపడిన బీజేపీ**

కాగా, పవార్ అబద్ధాలు ప్రచారం చేస్తూ మహారాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నారంటూ బీజేపీ మండిపడింది. మర్కద్వాడిలో జరిగిన కార్యక్రమంపై రాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే మాట్లాడుతూ, ఓటమిని శరద్ పవార్ అంగీకరించాలని, ఈ ఎన్నికల్లో ఆయనకు గట్టి దెబ్బతగిలిందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే తరహా అబద్ధాలు చెప్పినప్పటికీ ప్రజలు తిప్పికొట్టారని, ఇప్పుడు ఆయన మర్కద్వాడి వెళ్లారని అన్నారు. ఆయన వయస్సుకు అబద్ధాలు ఆడటం తగదని హితవు పలికారు. "పవార్‌ను మహారాష్ట్ర గౌరవిస్తుంది. మర్కద్వాడిలో చాలా ఎన్నికలు జరిగాయి. మహారాష్ట్రలో పలు ఎన్నికలు ఈవీఎంలపై జరిగాయి. కానీ వాళ్లెప్పుడూ ఈవీఎంలను వ్యతిరేకించ లేదు. 31 మంది ఎంపీలు ఎన్నికైనప్పుడు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ఉనికి కాపాడేందుకు పవార్ ప్రయాస పడుతున్నారు. ఆ ఎన్నికల్లోనూ మహా వికాస్ అఘాడి ఓడిపోతుందని ఆయనకు తెలుసు. వాళ్లకు డిపాజిట్లు కూడా రావు" అని బవాంకులే వ్యాఖ్యానించారు.

## ప్రతిపక్షాలు ప్రజాతీర్పును స్వాగతించాలి



మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి గెలుపుపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తుండటాన్ని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ఓడినప్పుడల్లా ఈవీఎంలను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారిందని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజారిటీని ప్రతిపక్షాలు స్వాగతించాలని ఆయన సూచించారు. గడిచిన రెండేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశామని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. దాని ఫలితమే ఈ ఎన్నికల్లో తమ విజయమని అన్నారు. ఇటీవల మహారాష్ట్రతోపాటు జార?ండ్ అసెంబ్లీకి, వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఎన్నికలు జరిగాయని, అక్కడ వాళ్లే (ప్రతిపక్షాలు) గెలిచారని, కాబట్టి అక్కడ ఈవీఎంలు బాగున్నట్లని షిండే విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో తమకు 43.55 శాతం ఓట్లు రాగా, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమికి 43.71 శాతం ఓట్లు పోలయ్యాయని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. కేవలం 0.16 శాతం ఓట్ల తేడావల్ల వాళ్లు 31 స్థానాల్లో గెలిస్తే.. తాము 17 స్థానాల్లో మాత్రమే గెలిచామని తెలిపారు. అప్పుడు వాళ్లు ఈవీఎంలపై ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు. ఈవీఎంల స్కామ్‌ను సాకుగా చూపి ఆదివారం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదని, కానీ ఇవాళ చేశారని, అంటే ఒకరోజులో ఈవీఎంల స్కామ్ ముగిసిపోయిందా..? అని ఆయన నిలదీశారు.

## యాంటీ డ్రోన్ విభాగంతో శత్రు దుర్భేద్యంగా సరిహద్దులు

**జోథ్‌పూర్:** మానవరహిత వైమానిక విమానాల వల్ల పెరుగుతున్న ముప్పును సమర్థవంతంగా తిప్పికొట్టి, సరిహద్దుల్లో భద్రతను పెంచేందుకు సమగ్ర డ్రోన్ నిరోధక విభాగాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. రాజస్థాన్‌లోని జోథ్‌పూర్‌లో ఆదివారంనాడు జరిగిన బీఎస్ఎఫ్ 60వ ఫౌండేషన్ పెరేడ్‌లో హోం మంత్రి పాల్గొన్నారు. డ్రోన్ల వల్ల తలెత్తుతున్న ముప్పు, ముఖ్యంగా భారత-పాకిస్థాన్ సరిహద్దుల వెంబడి డ్రోన్ల అనుమానాస్పద కదిలకలను ప్రధానంగా ఆయన ప్రస్తావిస్తూ, డ్రోన్ల అనుమానాస్పద కదలికలు భద్రతా దళాలకు సవాళ్లు విసురుతున్నందున దీనిని సమర్థవంగా ప్రభుత్వం ఎదుర్కొంటుందని చెప్పారు. లేజర్‌తో కూడిన యాంట్రీ డ్రోన్ గన్ మౌంటెడ్ మెకానిజం ప్రాథమికంగా మంచి ఫలితాలను ఇచ్చినట్టు అమిత్‌షా తెలిపారు. ఈ మెకానిజం ద్వారా పంజాబ్ సరిహద్దుల్లో ప్రత్యర్థి డ్రోన్ల కదలికలను గుర్తించి, కూల్చివేసిన కేసులు 3 శాతం నుంచి 55 శాతానికి పెరిగాయని చెప్పారు. 2023లో సుమారు 110 డ్రోన్లను మధ్యలోనే అడ్డుకోగా, ఈ ఏడాదిలోనే 260కి పైగా డ్రోన్లను అడ్డుకున్నామని, వీటిల్లో అత్యధికంగా డ్రోన్లు అక్రమంగా ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు ఉద్దేశించినవేనని తెలిపారు. ప్రత్యర్థి డ్రోన్ల ముప్పు రానున్న రోజుల్లో పెరిగే అవకాశాలున్న దృష్ట్యా డీఆర్‌డీఓ, రక్షణ, పరిశోధన సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్టు అమిత్‌షా తెలిపారు. త్వరలో సమగ్ర 'యాంటీ డ్రోన్ యూనిట్'ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇండియా-బంగ్లాదేశ్, ఇండియా-పాకస్థాన్ సరిహద్దులను శత్రుదుర్భేద్యం చేసేందుకు సమగ్ర సమీకృత నిర్వహణ వ్యవస్థ (సీబీబీఎంఎస్) పురోగతిలో ఉందన్నారు. ఉత్తరాది సరిహద్దు గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న 'వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రాం' (వీవీపీ)ను దేశంలోని అన్ని సరిహద్దు పల్లెలకు విస్తరిస్తామని తెలిపారు. కొత్తగా శిక్షణ తీసుకున్న 13,226 మందిని బీఎస్ఎఫ్‌లోకి తీసుకున్నామని, అదనంగా మరో 4000 మందిని రిక్రూట్ చేసేందుకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.




## మహారాష్ట్ర స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నర్వేకర్ నామినేషన్..

మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నర్వేకర్ నామినేషన్ దాఖలు చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, చంద్రకాంత్ పాటిల్ సమక్షంలో నర్వేకర్ రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. షెడ్యూల్ ప్రకారం మహారాష్ట్ర అసెంబ్లీలో రేపు స్పీకర్‌ను ఎన్నుకోను న్నారు. రేపు మధ్యాహ్నం స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. కాగా ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా.. షిండే, అజిత్ పవార్‌లు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.



## తండ్రితో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి చెక్ అందించిన యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ

డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ వంటి యూత్ ఫుల్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన నటుడు సిద్ధు జొన్నలగడ్డ. కొన్ని నెలల కిందట తెలుగు రాష్ట్రాల్లో సంభవించిన వరదల పట్ల స్పందించిన సిద్ధు... విరాళం ప్రకటించారు. ఈ నేపథ్యంలో, ఇవాళ తన తండ్రి సాయికృష్ణ జొన్నలగడ్డతో కలిసి తెలంగాణ సీఎం కార్యాలయానికి వచ్చాడు. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి తాము ప్రకటించిన రూ.15 లక్షల చెక్ ను సీఎం రేవంత్ రెడ్డికి అందించాడు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి యువ నటుడు సిద్ధు జొన్నలగడ్డను అభినందించారు. సమాజం పట్ల బాధ్యతతో ముందుకు రావడం హర్షణీయమని పేర్కొన్నారు. సిద్ధు జొన్నలగడ్డతో పాటు సీఎంను కలిసిన వారిలో డాక్టర్ సి.రోహిణ్ రెడ్డి, మహేంద్ర, నిర్మాత కాశి కొండ కూడా ఉన్నారు. ఈ భేటీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. సిద్ధు జొన్నలగడ్డను, ఆయన తండ్రి సాయికృష్ణ జొన్నలగడ్డను శాలువా కప్పి సత్కరించారు.



# అప్పుడు ఇరిగేషన్.. ఇప్పుడు ఇరిటేషన్

**హైదరాబాద్:** కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ పెరిగితే.. రేవంత్ పాలనలో ఇరిటేషన్ పెరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యంగా మారిందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఇలాంటి నిర్బంధాలు, నిరంకుశత్వం చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూళ్ల ముందు పోలీస్ పికెట్ల గురించి ఏనాడైనా విన్నామా అని ప్రశ్నించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నిర్బంధాలు కొనసాగుతున్నాయని చెప్పారు. రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా రంగులు మార్చుతున్నాడని, దుర్భాషా దురంధరుడు అని బిరుదు ఇవ్వాలన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ఏడాది పాలనపై 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరుతో బీఆర్ఎస్ ఛార్జిషీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జిషీట్. ప్రజలు, ప్రజా సమస్యలు, ఆరు గ్యారంటీల అమలుపై చార్జిషీట్. కాంగ్రెస్ ఏడాది పాలన ప్రజా పీడిత పాలన. ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రజస్వామ్యం అపహాస్యంగా మారింది. తెలంగాణ ఉద్యమంలోనూ ఇలాంటి నిర్బంధాలు, నిరంకుశత్వం చూడలేదు. స్కూళ్ల ముందు పోలీస్ పికెట్ల గురించి ఏనాడైనా విన్నామా?. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నిర్బంధాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది. మీడియా, సోషల్ మీడియాలపై ఆంక్షలు విధించారు. బీఆర్ఎస్ నాయులు, ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారు. గిరిజన బిడ్డల మీద లాఠీచార్జి చేశారు. తిట్లు, ఒట్లు, పోట్లు ఇదే రేవంత్ పాలన. పోలీసులతోనే పోలీసు కుటుంబాలను కొట్టించారు. ప్రతికూల దృక్పథంతో రేవంత్ పాలన ప్రారంభమైంది. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ధమాలైంది. 6 గ్యారంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైంది. సీఎం ఛాంబర్‌కు ఎవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు. దేశంలోనే రేవంత్ ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్యం నవ్వులపాలైంది. పదేండ్ల కేసీఆర్ పాలన ఎట్లుండె.. ఏడాది కాంగ్రెస్ పాలన ఎట్లుంది?. రూ.60 కోట్లున్న రాష్ట్ర బడ్జెట్‌ను రూ.3 లక్షల కోట్లకు కేసీఆర్ పంచారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు, నిరుద్యోలు, రైతులు రోడ్డెక్కారు.

**అన్ని రంగాల్లో విఫలం..**

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ డ్యామేజీ అయింది. ఖమ్మం, మహబూబాబాద్ వరద సహాయక చర్యల్లోనూ ఘోరంగా విఫలమైంది. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాలేదు. వరదల్లో చిక్కుకున్న 8 మంది తమను తాము రక్షించుకున్నారు. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన తమపై రాళ్ల దాడి చేశారు. శాంతి భద్రతల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం. రాష్ట్రంలో ఆందోళనలు, అలజలు పెరిగిపోయాయి. ముసలోళ్ల నెల పింఛను గుంజుకున్న మదునష్టపు సర్కార్ ఈ కాంగ్రెస్. బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ప్రయాణికులు కొట్టుకుంటున్నారు. రేవంత్ అసమర్థ పాలనతో అన్ని రంగాల్లోనూ రాష్ట్రం విఫలమైంది. గచ్చిబౌలి-శంషాబాద్ మెట్రో రైలు రద్దు చేశారు.

**అప్పుడు ఇరిగేషన్.. ఇప్పుడు ఇరిటేషన్**

విద్యాభరోసా రూ.5 లక్షలు ఇస్తామని మోసం చేశారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను మోసం చేశారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4.26 లక్షల కోట్లు అప్పుచేస్తే.. రేవంత్ సర్కార్ ఏడాదిలోనే రూ.లక్ష కోట్లు అప్పు చేసింది. కాళేశ్వరం నీళ్లు లేకుండానే కోటీ 53 లక్షల మెట్రిక్



టన్నుల వరి పండిందని ముఖ్యమంత్రి సహా మంత్రులంతా అబద్ధాలు చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 68 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంటనే ఎలా పండింది?. కేసీఆర్ హయాంలో వరి పంట కోటీ 60 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. కేసీఆర్ ఏమీ చేయకుండానే కోటి మెట్రిక్ టన్నుల పంట పెరిగిందా?. కాళేశ్వరం ప్రాజెక్టు సహా అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ కాకతీయలో భాగంగా వేలాది చెరువులు బాగుచేశాం. వేలాది చెక్‌డ్యాములు నిర్మించి నీళ్లు అందించాం. ఏడాదికి 6.5 లక్షల ఎకరాలు కొత్త ఆయకట్టు తీసుకొస్తామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఏడాదిలో 6,500 ఎకరాలైనా కొత్త ఆయకట్టు వచ్చిందా?. పాలమూరు బిడ్డనని చెప్పుకునే నైతిక అర్హత రేవంత్‌రెడ్డికి లేదు. కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ పెరిగింది. రేవంత్ పాలనలో ఇరిటేషన్ పెరిగింది.

**అంతా మోసం..**

అన్ని పంటలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. బోనస్‌ను బోగస్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడేమో సన్నవడ్లకే బోనస్ మాటమార్చారు. మద్దతు ధరకంటే తక్కువకే రైతులు ధాన్యం అమ్ముకున్నారు. రైతుల ధాన్యం సగం దళారుల పాలైంది. వ్యవసాయ డిక్లరేషన్‌లోని 9 హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు ఇస్తామని మోసం చేశారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని మోసం చేశారు. ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ మోసం చేశాడు. నిరుద్యోగుల రెక్కలు విరిచి, డొక్కలో గుద్దిం చిండు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ అపాయింట్‌మెంట్స్ ఇచ్చాడు. నిరుద్యోగ భృతి నెలకు రూ.4 వేలు ఇస్తామని మోసం చేశారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్లో జాబులు లేవు. అశోక్ నగర్‌లో నిరుద్యోగులపై రేవంత్ లాఠీచార్జులు చేయించాడు. రేవంత్ పాలనలో గురుకులాలకు గ్రహణం పట్టింది. పురుగుల అన్నం, గొడ్డుకాలం తినలేకపోతున్నామని విద్యార్థుల ఆందోళనలు. పాముకాట్లు, అనారోగ్యంతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. ఈ మరణాలకు రేవంత్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

**మురికి కూపాలుగా పల్లెలు**

కేసీఆర్ హయాంలో క్రమం తప్పకుండా పల్లెప్రగతి, పట్టణ ప్రగతికి నిధులు ఇచ్చేది. రేవంత్ పాలనలో పల్లెలకు నిధులు రాక మురికి కూపాలుగా మారాయి. హరితహారంలో నాటిని మొక్కలకు నీళ్లు పోసే దిక్కులేదు. హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇండ్లు కూల్చారు. ఇంట్లో ఉన్న పుస్తకాలు తెచ్చుకుంటానని ఓ చిన్నారి అడిగినా కనికరించలేదు. ప్రజలు తిరగబడితే ఇక ఇండ్లు కూలగొట్టమని అంటున్నారు. కూలగొట్టిన ఇండ్లకు ఎవరు నష్టపరిహారం ఇస్తారు?. మూసీ పేరిట రేవంత్‌రెడ్డి లంకెబిందెలు వెతుకుతున్నారు. మూసీ ప్రక్షాళన అనేది మురికి నీళ్లు వచ్చే చోట ప్రారంభించాలి. రేవంత్ మాత్రం ఇండ్ల కూల్చివేతతో ప్రారంభించాడు. భూములు స్వాధీనం చేసుకుని తన అనుయాయులకు కట్టబెట్టు కుట్రలు చేస్తున్నాడు. రూ.16 వేల కోట్లతో ప్రక్షాళన పూర్తయ్యేదానికి రూ.లక్షన్నర కోట్లు ఎందుకు?. రేవంత్ ఏడాది పాలనపై మూసీ బాధితులు ఏడు దోసిళ్ల మన్ను పోస్తున్నారు.

**ఊసరవెల్లిలా..**

ఊసరవెల్లిలా రంగులు మార్చే రేవంతూ.. లగచర్ల గిరిజన రైతుల దెబ్బకు జడిసి ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అంటున్నడు. రేవంతఃకి నిజంగా ఉపాధి కల్పనపై చిత్తశుద్ధి ఉంటే.. మా కేటీఆర్ చెప్పినట్టుగా కల్వకుర్తిలో నీకున్న 500 ఎకరాల భూమి ఇవ్వు. కాంగ్రెస్ వస్తే 14 వేల ఎకరాల ఫార్మాసిటీ భూములను రైతులకు తిరిగి ఇస్తానన్నాడు. ఇప్పుడేమో రైతుల నుంచి 30 వేల ఎకరాలు తీసుకుంటాననంటున్నడు. రేవంత్ రెడ్డికి ఉన్న 500 ఎకరాలు ఇండస్ట్రియల్ పార్కుకు ఇవ్వాలి. రేవంత్ తన వైఫల్యాలను ప్రతిపక్షాలపైకి నెడుతున్నాడు. నవ్విపోదురుగాక నాకేమిటి సిగ్గు అన్నట్టు అజ్ఞానంగా వ్యవహరిస్తున్నడు. హైదరాబాద్ చుట్టూ మూడు సముద్రాలున్నాయని రేవంత్ అన్నాడు. బాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందన్నాడు. మల్లన్నసాగర్‌లో 14 వేల ఎకరాలు నీట మునిగితే 50 వేల ఎకరాలన్నాడు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఒక్క ఇల్లు కట్టలేదని బొంకాడు.

**దుర్భాషా దురంధరుడు..**

రేవంత్‌రెడ్డికి దుర్భాషా దురంధరుడు అని బిరుదు ఇవ్వాలి. రేవంత్ ఉన్మాదిలా బూతు మాటలతో రెచ్చిపోతున్నడు. రేవంత్ మాటలు వింటే చిన్న పిల్లలు చెడిపోతారని టీవీలు బంద్‌చేస్తున్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన తెలంగాణ ప్రజలను హతాశుల్ని చేసింది. పదేండ్లలో కేసీఆర్ పెంచిన బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ దిగజార్చాడు. రేవంత్ తన పరువు తీసుకోవడమే కాకుండా రాష్ట్ర పరువు తీస్తున్నాడు. ఏడాది రేవంత్ పాలన తెలంగాణకు తీరని వేదన మిగిల్చింది. ఏడాదిలో తాము ఏం కోల్పోయామో రాష్ట్ర ప్రజలకు తెలిసొచ్చింది.' అని హరీశ్ రావు అన్నారు.

మాకు ఆయన ఫ్రస్ట్రేషన్ అర్థమవుతోంది..

కానీ ఆయన బూతులను సహించం.. రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజం

రేవంత్ రెడ్డి పాలనలో రైతు సంక్షేమానికి రాహు కాలం.. వ్యవసాయానికి గ్రహణం పట్టిందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ఏడాది పాలనపై 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరుతో బీఆర్ఎస్ ఛార్జిషీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రేవంత్ పరిపాలన వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతు సంక్షేమం నీరుగారిపోతున్నదని అన్నారు.

అధికారంలోకి రాంగనే మొదటి సంతకం రుణమాఫీ మీదనే పెడుతానని రేవంత్ రెడ్డి అన్నారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిండు కానీ.. రైతులకు చేసిన ప్రమాణం మాత్రం నిలుపుకోలేదని తెలిపారు. రుణమాఫీపై సవాలు చేస్తే ఆగస్టు 15వ తేదీ అని కొత్త గడువు పెట్టిండని అన్నారు. కనిపించిన దేవడి మీదల్లా ఒట్లు పెట్టి.. నాలుగు కోట్ల ప్రజలనే కాదు.. మూడు కోట్ల దేవతలను కూడా మోసం చేసిండని మండిపడ్డారు. ఇప్పటికీ ఈ రాష్ట్రంలో 50 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని చెప్పారు. 31 రకాల సాకులు సృష్టించి, సగం మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టిన దగాకోరు ప్రభుత్వమని రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. రుణమాఫీపై నిజాలు బయటపెడుతున్నందుకే తనపై ముఖ్యమంత్రికి ఎక్కడ లేని కోపం వస్తుందని హరీశ్‌రావు అన్నారు.

## ప్రొఫైల్ పిక్ మార్చిన బీఆర్ఎస్ పార్టీ... కానీ...!

డిసెంబరు 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

తాజాగా తెలంగాణ తల్లి బొమ్మను ప్రొఫైల్ పిక్ గా పెట్టుకున్న బీఆర్ఎస్

బీఆర్ఎస్ పిక్ లో తెలంగాణ తల్లికి కిరీటం

కాంగ్రెస్ సర్కారు బొమ్మలో కిరీటం లేకుండా తెలంగాణ తల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 9వ తేదీన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపడుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణ తల్లి విగ్రహం ఫొటోను ఇటీవల విడుదల చేశారు. ఆ విగ్రహం కాస్త భిన్నంగా ఉండడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ తన ప్రొఫైల్ పిక్ ను మార్చింది. తెలంగాణ తల్లి విగ్రహం బొమ్మను ప్రొఫైల్ పిక్ గా పెట్టుకుంది. అయితే, ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ తల్లి బొమ్మకు, బీఆర్ఎస్ ప్రొఫైల్ పిక్ లోని తెలంగాణ తల్లి బొమ్మకు తేడా ఉంది. కాంగ్రెస్ బొమ్మలో విగ్రహానికి కిరీటం లేదు, బీఆర్ఎస్ బొమ్మలో తెలంగాణ తల్లికి కిరీటం ఉంది. అంతేకాదు, ముఖం కూడా మార్పు ఉంది.

# ధరణి పోర్టల్ రద్దు

-మొదటిపేజీ తరువాయి




పరిగణలోకి తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్స్‌ను గాలికి వదిలేసిందని విమర్శించారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పూర్తయిన ఇళ్లను దసరా లోపు పేద ప్రజలకు అందజేస్తామని మంత్రి తెలిపారు. వెంటనే మరమ్మతులు మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4వేల ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతిపక్షాల సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు.

అక్టోబర్ 7తో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతుందని.. అయితే, ఈ పది నెలల్లో ప్రజలు కోరుకున్న వాటిని సాధించలేకపోయామన్నారు. రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలకు స్మార్ట్ కార్డుతో అనుసంధానం చేస్తామని చెప్పారు. ఈ దసరా లోపు స్మార్ట్ కార్డులు ఇస్తామన్నారు. అర్హతలను బట్టి స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రుణమాఫీ రైతులందరికీ త్వరలోనే డబ్బులు జమ చేస్తామన్నారు.

మరోవైపు, లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం అనుకున్నంత వేగంగ పుంజుకోవడం లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అందుకే, పురపాలక, రెవెన్యూ శాఖలే కాకుండా అవసరమైతే ఇతర శాఖలకు చెందిన సిబ్బందిని కూడా నియమించుకుని దరఖాస్తుల పరిశీలన వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో కొన్ని జిల్లాల్లో నీటిపారుదల శాఖ అధికారులను కూడా దరఖాస్తు పరిశీలన బృందాల్లో నియమించారు. గత నెలాఖరు వరకు సుమారు 4.50 లక్షల దరఖాస్తుల పరిశీలన మాత్రమే పూర్తియిందని, వాటిలో ఆమోదించినవి 70 వేలలోపే ఉన్నట్లు సమాచారం. పలు జిల్లాల్లో ఎల్ఆర్ఎస్ నత్తనడకన సాగుతుండటంతో ఆయా జిల్లాల కలెక్టర్లపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

గిరిజన నియోజకవర్గాల్లో ఎక్కువ ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు.పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేయని పనులను ఒక సంవత్సరం కాలంలోనే రేవంత్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని అన్నారు. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి యూట్యూబ్ చానల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. ఇప్పటికీ కొన్ని అమలు చేశామని.. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. పదేళ్లలో కేసీఆర్ కట్టిన ఇళ్లు గ్రామాల్లో కనపడటం లేదన్నారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గనికి 3500 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు.

## తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం..

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వాలు మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని నిలదీశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభ సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని, అంశాల వారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ సూచించారు. విద్యారంగంలో ప్రభుత్వ వైఫల్యాలను, ముఖ్యంగా గురుకుల పాఠశాలల్లో నెలకొన్న పరిస్థితులను ఎండగట్టాలని అన్నారు. మూసీ సుందరీకరణ, హైడ్రా అంశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలని పేర్కొన్నారు. రైతుబంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. గురుకులాలు, విద్యారంగంలో వైఫల్యాలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని.. నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తి చూపాలన్నారు. ఫిబ్రవరి బహిరంగ సభలో సర్కార్ వైఖరిని ఎండగతామన్నారు. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ఉంటుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలన్నారు.

## వస్తే గౌరవం పెరుగుతోంది.. లేకుంటే..



-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి హాజరుకాకుంటే తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణతో సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీజేపీలో నాటి ఎమ్మెల్యే యండల లక్ష్మీనారాయణ తన పదవికీ రాజీనామా చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ కిషన్ రెడ్డి మాత్రం తన పదవికి రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు హాజరు కాని నేతలకు తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ రావాలని ఆహ్వానిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

**మాజీ సీఎం కేసీఆర్‌ను స్వయంగా ఆహ్వానించిన ప్రభుత్వం**

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆహ్వానించింది. శనివారం అంటే.. డిసెంబర్ 7వ తేదీన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.

**అందుకే డిసెంబర్ 9వ తేదీ..**

మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని గతంలో నాటి టీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తయారు చేయించారు. తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ సైతం తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో ఇరు విగ్రహాలు మధ్య రూపు రేఖల్లో తీవ్ర మార్పు ఉంది. దీంతో అటు ప్రతిపక్ష బీఆర్ఎస్, ఇటు అధికార కాంగ్రెస్ పార్టీల నేత మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇంకోవైపు 2014లో నాటి యూపీఏ అధ్యక్షురాలు సోనియాగాంధీ 23 జిల్లాలతో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో.. ఆ రాష్ట్ర వాసుల కల సాకారమైనట్లు అయింది. దీంతో సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9వ తేదీ. దాంతో ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు.

## ఆ చార్జిషీట్‌ను రిప్రజెంటేషన్‌గా భావిస్తున్నాం

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది పాలనను విమర్శిస్తూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చార్జిషీట్ విడుదల చేయడం తెలిసిందే. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే తమను విమర్శిస్తున్నారని, ఇప్పుడు ఏడాది పూర్తి కాగానే చార్జిషీట్ అంటున్నారని మండిపడ్డారు. అయితే, ఈ చార్జిషీట్ ను విపక్షాలు తమకు ఇచ్చిన రిప్రజెంటేషన్ గా భావిస్తామని అన్నారు. అందులోని అంశాలు ప్రజలకు సంబంధించినవి అయితే వాటిని పరిశీలిస్తామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని, ఒక్కటే అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తల్లో.... ప్రభుత్వం ఎలా నడుస్తుంది? అంటూ పిల్లి శాపనార్థాలు పెట్టారని వెల్లడించారు. ప్రభుత్వాన్ని కూలగొడతామన్నారని, ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

## మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం

-మొదటిపేజీ తరువాయి

సాధించిన కొన్ని కీలక విజయాలు మరోసారి గుర్తు చేయాలని అనుకుంటున్నా.
మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం
200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్
25 లక్షల మంది రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ
రూ.21వేల కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ
ఎంఎస్పీ కంటే ఎక్కువ ఉన్న సన్న బియ్యం క్వింటాకు రూ.500 బోనస్
రైతులకు 24/7 ఉచిత విద్యుత్
4 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నాయి
అధికారం చేపట్టిన మ్నెదటి ఏడాదిలోనే యువతకు 55 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు
ప్రైవేట్ రంగంలో లక్షల ఉద్యోగాలను సృష్టించి, 12 ఏళ్లలో అత్యల్ప నిరుద్యోగిత రికార్డు నమోదు
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపనలు
మాదక ద్రవ్యాలు నిర్మూలన, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యుద్ధం
యంగ్ ఇండియా స్కిల్ విశ్వవిద్యాలయం, స్పోర్ట్స్ విశ్వవిద్యాలయాల ఏర్పాటు
గత తొమ్మిది నెలల్లో ఎఫ్‌డీఐలు రెట్టింపు
గత 11 నెలల్లో మొత్తం పెట్టుబడులు 200 శాతానికి పైగా పెరిగాయి
క్లైమేట్ క్రైసిస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు అర్బన్ రీఇమాజినేషన్ ప్రోగ్రామ్‌ను చేపట్టి దేశంలోనే హైదరాబాద్‌ను మొదటి నగరంగా మార్చడం
భారీ వృద్ధి, జీవన సౌలభ్యాన్ని నిర్ధారించడానికి ఫ్యూచర్ సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో రీజనల్ రింగ్ రోడ్
రీజనల్ రింగ్ రైలు, రేడియల్ రోడ్లు, మెట్రో రైల్, భారతదేశపు మొట్టమొదటి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీతో సహా అనేక ఇతర ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్మించడం
తెలంగాణలో సమగ్ర కులగణన
హైదరాబాద్ నగరంలో త్వరలో ట్రాన్స్‌జెండర్ మార్షల్స్ ద్వారా ట్రాఫిక్‌ను నిర్వహించే భారతదేశపు మొదటి నగరంగా అవతరించబోతున్నాం" అని చెప్పారు.

## సంపాదకీయం

# ఏడు లక్షల మంది ఆత్మహత్యలా

విద్య ఎప్పుడో వ్యాపారంగా మారింది. తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని, మంచి ర్యాంకు సాధించాలన్న తల్లిదండ్రుల ఆరాటమే కార్పొరేట్ కాలేజీలకు పెట్టుబడిగా మారింది. విద్యా వ్యాపారాన్ని పెంచి పోషిస్తోంది. ఈ ఇరువురి ఆటలో విద్యార్థులు సమిధలవుతున్నారు.చదువుకునే రోజులు పోయాయి.. చదువుకొనే రోజులు ఎప్పుడో వచ్చాయి. సౌకర్యాలు.. ర్యాంకులు, అనుభవం కలిగిన అధ్యాపకులను సాకుగా చూపి.. ఇష్టానుసారంగా కాలేజీలు ఓపెన్ చేస్తున్నాయి కార్పొరేట్ సంస్థలు. ఇందులో అడ్మిషన్ల పేరుతో లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటున్నాయి. తల్లిదండ్రులు కూడా కార్పొరేట్ కాలుజీలో చేర్పిస్తే తమ పిల్లల భవిష్యత్ బాగుంటుందని భావిస్తున్నారు. ఇదే ఆరాటాన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు తమకు పెట్టుబడిగా మార్చుకుంటూ విద్యా వాప్యారాన్ని విస్తరిస్తున్నాయి. అందినకాడికి దోచుకుంటున్నాయి. మరోవైపు ఫీజులు తీసుకున్నాం కాబట్టి విద్యార్థుల సామర్థ్యానికి మించి చదువులపై ఒత్తిడి చేస్తున్నారు. తిట్టడం, కొట్టడం, అవమానించడం లాంటి ఘటనలు నిత్య కృత్యమయ్యాయి. ఇటు తల్లిదండ్రులకు ఏమీ చెప్పుకోలేక.. అటు చదవలేక విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో ఎక్కువ మంది నీట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉంటున్నట్లు ఒక పరిశీలనలో తేలింది.గణాంకాల ప్రకారం, చదువుకుంటోన్న విద్యార్థుల వయసు 15 నుంచి 17 ఏళ్ల మధ్య ఉంటుంది. ఈ నగరంలో తమ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఒంటరిగా జీవించడం అంత తేలికైన విషయం కాదురోజూ కనీసం 13 నుంచి 14 గంటల పాటు చదువుకోవాల్సి ఉంటుంది. టాపర్లతో తీవ్రమైన పోటీ ఉంటుంది. ఇది విద్యార్థులను మరింత ఒత్తిడికి గురి చేస్తుంది.ప్రభుత్వ డేటా ప్రకారం, 2021 ఏడాదిలో భారత్‌లో 13 వేల మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. 2020 గణాంకాలతో పోలిస్తే, ఈ గణాంకాలు 4.5 శాతం ఎక్కువ.ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న వివరాల ప్రకారం, ప్రతి సంవత్సరం సుమారు 7 లక్షల మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు.15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసు ఉండి చనిపోతున్న వారిలో ఆత్మహత్య నాలుగో ప్రధాన కారణంగా ఉంటోంది.పది రోజుల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక కట్టడి చేయాల్సిన పాలకులు, అధికారులు చోద్యం చూస్తున్నారు.బీబీనగర్ మండలం పెద్దపలుగు తండాకు చెందిన భానోత్ తనూష్‌నాయక్ తల్లిదండ్రులు నగరానికి వలస వచ్చారు. కుషాయిగూడలో నివాసం ఉంటున్నారు. అన్నోజిగూడలోని నారాయణ జూనియర్ కలేజీలో తనుష్‌ను ఇంటర్ (ఎంపీసీ) ఫస్ట్ ఇయర్ లో చేర్పించారు. హాస్టల్ బాత్‌రూంలోకి వెళ్లి ఎంతసేపటికీ బయటకు రాలేదు. దీంతో విద్యార్థులు తలుపులు పగుల గొట్టి లోనికి వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. సిబ్బంది వెంటనే తనుష్‌ను ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తనుష్ ఫిట్స్‌తో చనిపోయాడని యాజమాన్యం బుకాయిస్తోంది. ఒత్తిడి కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం చిన్న తండాకు చెందిన ప్రజ్ఞారెడ్డి ప్రగతినగర్‌లోని ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ ఐఐటీ గర్ల్స్ క్యాంపస్‌లో ఎంపీసీ సెకండియర్ చదువుతోంది. కళాశాల హాస్టల్‌లో ఉంటోంది. సోమవారం ఉదయం 9:30 గంటలకు తాను ఉంటున్న హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుంది. యాజమాన్యం విషయం దాచి మతదేహాన్ని హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించింది. ప్రజ్ఞారెడ్డి మతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుందా లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.జిల్లా కోదాడలోని స్నేహ నర్సింగ్ కళాశాలలో అసోం రాష్ట్రానికి చెందిన నర్గిస్ పర్వీన్ బీఎస్సీ సెకండియర్ చదువుతోంది. కాలేజీ ఫీజు చెల్లింపు ఆలస్యమైంది. దీంతో యాజమాన్యం విద్యార్థినిపై ఫీజు కోసం ఒత్తిడి చేసింది. దీంతోకాలేజీ హాస్టల్‌లోని తన గదిలో శానిటైజర్ తాగింది. గమనించిన సహచర విద్యార్థులు సూర్యపేట ఆస్పత్రికి తరలించగా కోలుకుంటోంది.స్మార్ట్‌ఫోన్లు ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతుల్లో ఉంటున్నాయి. కొంతమంది పిల్లలు వాటిని దుర్వినియోగం చేస్తున్నారు. ఇంటర్నెట్‌కు బానిసలుగా మారుతున్నారు.దీని వల్ల, కొందరు క్లాస్‌లకు బంక్ కొడుతున్నారు. దీంతో ఇతర పిల్లలతో పోలిస్తే వెనుకబడి పోతున్నారు. పిల్లలు వెనుకబడిపోయినప్పుడు డిప్రెషన్‌లో కూరుకుపోతున్నారు. ఆ తర్వాత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఇక్కడ కోచింగ్ చాలా వేగంగా ఇస్తారు. ఒకవేళ ఒకటి లేదా రెండు మూడు రోజులు క్లాస్‌లకు వెళ్లకపోయినా, కోచింగ్ ఇన్‌స్టిట్యూట్లు చెబుతున్న పాఠాలను వారు అందుకోలేకపోతారు.” సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎంఎల్ అగర్వాల్ చెప్పారు.200 నుంచి 300 వరకు విద్యార్థులున్న క్లాస్‌లు ఒకసారి వెనుకబడితే, ఆ సిలంబస్‌ను అందుకోవడం అంత తేలికైన విషయం కాదు.దీంతో మానసిక ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోతుంది. ఈ ప్రభావం టెస్ట్‌లపై కనిపిస్తోంది. ఇది విద్యార్థులలో మరింత ఒత్తిడిని పెంచుతోంది. నిపుణులు చెబుతున్న ప్రకారం, కోటాలో చదువుకుంటోన్న చాలా మంది విద్యార్థుల వయసు 15 నుంచి 17 ఏళ్ల మధ్యలో ఉంటుంది. వారి జీవితాల్లో ఇది చాలా కీలకమైన సమయం. కానీ, వాస్తవంగా వారింకా పిల్లలే.పిల్లలు ఇక్కడికి వచ్చే సమయం, శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందే దశ. హార్మోనల్ మార్పులు కూడా అప్పుడే వస్తాయి” అని డాక్టర్ ఎంఎల్ అగర్వాల్ చెప్పారు. పిల్లల మనస్సులో ఏముందో తల్లిదండ్రులు తెలుసుకుంటూ ఉండాలి. వారితో ఎక్కువ సేపు గడపాలి, మాట్లాడాలి. దీంతో పిల్లలు వారి మనస్సులోని భావనలను బయటికి చెబుతారు” అని నిపుణులు సూచించారు.

# ఆకాశవాణి అగ్రగణ్య కళాకారుడు



నేదునూరి కృష్ణమూర్తి (1927, అక్టోబరు 10 – 2014, డిసెంబరు 8) కర్ణాటక సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి బిరుదు పొందిన వాడు. మొదట్లో వయొలిన్ మీద ఆసక్తితో ఉన్నా తర్వాత గురువుల సలహాపై గాత్ర సంగీతం వైపు మొగ్గు చూపాడు. శ్రీపాద పినాక పాణి వంటి వారి వద్ద శిష్యరికం చేశాడు. అన్నమాచార్య సంకీర్త నలు, రామదాస కీర్తనలను స్వర పరిచాడు. నాదసుధా తరంగిణి అనే ట్రస్టును ఏర్పాటు చేసి స్వరపరిచిన కీర్తనలను వాటి నొటేషన్లతో సహా ప్రచురించాడు. కృష్ణమూర్తి అక్టోబరు 10, 1927 న తూర్పు గోదావరి జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో రామమూర్తి పంతులు, విజయలక్ష్మి దంపతులకు జన్మించారు. ఇంట్లో అందరికన్నా చిన్నవారు. వీరి తండ్రి పిఠాపురం రాజా వారి సంస్థాన కార్యాలయంలో పనిచేస్తూండే వారు. నేదునూరి 1940 లో విజయనగరం మహారాజా సంగీత కళాశాలలో వయొలిన్, గాత్రంలో ప్రాథమిక శిక్షణ పొందారు. కీర్తిశేషులు ద్వారం నరసింగరావు నాయుడు శిష్యుడిగా ఉన్నారు. 1945 నుంచి సంగీత సభలలో పాల్గొంటూ వచ్చారు. 1949లో ప్రముఖ సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి వద్ద చేసి సంగీతంలో గమకాలు, ఇతర మెళకువలలో శిక్షణ పొంది, సంగీత నైపుణ్యానికి మెరుగులు దిద్దారు. ఆల్ ఇండియా రేడియోలో అగ్రగణ్య కళాకారుడిగా వెలుగులోకి వచ్చారు. 1951 నుండి ఐదు దశాబ్దాలకు పైగా మద్రాసు సంగీత అకాడమీలో ప్రదర్శనలు ఇస్తూ వచ్చారు. బాల్యం నుండి ఆయనకు సంగీతంలో మంచి అభిరుచి ఉండేది. అష్టపదులు, తరంగాలు, రామాయణ కృతులు పాడారు. చిన్నతనంలో నేదునూరి గ్రామంలో పెరిగిన ఆయన, విద్వాన్ అప్పా రావు వద్ద వర్ణాలుబీ కల్లూరి వేణు గోపాల రావు వద్ద అష్ట పదులు, తరంగాలు నేర్చుకున్నారు. అప్పల నరసింహం సహాకారంతో విజయ నగరం మహారాజా కాలేజీలో చేరారు. ఆయన అనేక అన్నమయ్య కృతులకు బాణీలు కట్టాడు. “నానాటి బ్రతుకు నాటకము” కీర్తనకు నేదునూరి కట్టిన బాణీని ప్రశంసిస్తూ ఎం. ఎస్. సుబ్బలక్ష్మి “నేదునూరి గారూ, ఆ ఒక్కపాటకు బాణీని కట్టినందుకు మీకు సంగీత కళానిధి ఇవ్వచ్చుండి” అని మెచ్చుకున్న సంఘటన. 1991 లో సంగీత కళానిధి పురస్కారం ఇచ్చినప్పుడు సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ ఆయన పేరును ప్రతిపా దించగా, సుబ్బలక్ష్మి ఆ ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేశారు. 2013 లో కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారానికి కూడా ఎంపికయ్యారు. సంగీత లోకంలో ప్రముఖ స్థానం సంపాయించు కున్నారు. సంగీత అకాడమీలో యాభై యేళ్ళకు పైగా పాడారు. తన సుదీర్ఘ సంగీత యాత్రలో అనేక సంగీత కోవిదు లయిన ద్వారం వెంకట స్వామి నాయుడు, డాక్టర్ శ్రీపాద పినాక పాణి, లాల్గుడి జయరామన్, ఎం ఎస్ సుబ్బులక్ష్మి, పేరి శ్రీరామ మూర్తి (వయొలిన్), వెంకట రమణ (మృదంగం), నేమాని సోమ యాజులు (ఘటం) ఇత్యాదులచే నేదునూరి కొనియాడబడ్డారు. నేదునూరి విజయవాడ జీ వీ ఆర్ ప్రభుత్వ సంగీత, నాట్య కళాశాల, ప్రధాన అధ్యాపకుడిగా, సికింద్రా బాద్, విజయ నగరం, తిరుపతి సంగీత కళాశాలలో పని చేసారు. వేంకటేశ్వర, నాగార్జున విశ్వ విద్యాలయాలలో ఆర్ట్స్ విభాగం డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా, ఆల్ ఇండియా రేడియో, సంగీత విభాగ ఆడిషన్ బోర్డ్ సభ్యుడిగా పనిచేసారు. కొంతకాలం ఆంధ్ర విశ్వ విద్యాలయం గౌరవ ఆచార్యుడిగా ఉన్నారు. నేదునూరి కృష్ణమూర్తి స్వర పరచిన కీర్తనలలో – దాశరథి శతకం పద్యాలు, రాగ సుధా రసాలతో భద్రాచల రామదాస కీర్తనలు సీడీల రూపంలో తెచ్చారు. అన్నమాచార్య సంకీర్తనలు, పద కదంబం మీద పలు సీడీలు, కేసెట్లు వెలువరించారు. ఆల్ ఇండియా రేడియో భక్తి రంజనిలో కూర్చిన నారాయణ తీర్థ తరంగాలు, రామదాస కీర్తనలు వాసికెక్కాయి. టీ టీ డీ – ఆస్థాన విద్వాంసులుగా నియమితులైయ్యారు. అన్నమాచార్య కృతులని కూర్చి సంగీత లోకానికి అందించారు. మద్రాసు సంగీత అకాడమి నుండి సంగీత కళానిధి గౌరవం అందు కున్నారు. శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం (2002), నేషనల్ ఎమినెన్స్ అవార్డు (2006), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి కళా నీరాజనం పురస్కారం (1995), 2013 లో కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారం అవార్డులు, గౌరవ పురస్కారాలు అందుకున్నారు. నేదునూరి ప్రముఖ శిష్యులలో కళాప్రపూర్ణ చిట్టి అబ్బాయి, శ్రీమతి కోక సత్యవతి, శ్రీమతి కె. సరస్వతి వుధ్యార్తి, జి. బాలకృష్ణ ప్రసాద్, శ్రీమతి శోభారాజు, మల్లాది సోదరులు (శివరామ ప్రసాద్, రవి కుమార్) ఉన్నారు. నేదునూరి 2014 డిసెంబరు 8న, అనారోగ్యంతో బాధపడుతూ 87 సంవత్సరాల వయసులో దేహం చాలించారు.

# జలాంతర్గాముల నిర్మాణంలో భారత్ ఘనత

భారత దేశములో జలాంతర్గామి దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు 8 వ తేదీన జరుపు తారు. డిసెంబర్ 1967 లో భారత నౌకాదళంలో ప్రవేశపెట్ట బడిన తొలి జలాంతర్గామి – ఐ ఎన్ ఏస్ కల్వరి. కల్వరిని భారత నౌకాదళంలో ప్రవేశ పెట్టబడిన రోజైన డిసెంబర్ 8న జలాంతర్గామి దినంగా భారత నావికాదళం జరుపు కుంటుంది. జలాంతర్గామి నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. ప్రత్యర్థులు జలగర్భ మార్గాల ద్వారా దొంగదెబ్బ తీసే అవకాశం ఉందని క్రీ.పూ. 332లోనే గుర్తించాడు అలెగ్జాండర్. అందుకే జలాల కింద కూడా పహారా కాయాలని అనుచరులను ఆదేశించాడు. ఓ అమోఘమైన ఘంటజాడీ (డైవింగ్ బెల్) ని రూపొందించి దాన్లో ఆయనే స్వయంగా జలాల్లోకి దిగినట్టు ప్రచారంలో ఉంది. పదిహేనో శతాబ్దం చివర్లో.. విఖ్యాత దార్శనికుడైన లియోనార్డో డావిన్సీ.. జల మధ్యంలోకి దూసుకుపోయే సైనిక పాటవం గురించి ప్రస్తావించాడు. ఇంగ్లండ్‌లో ఉంటున్న డచ్ వైద్యుడు కొర్నీలియస్ డ్రెబ్బెల్ 1620లో ఎక్కువ సమయం నీటిలోపల ఉండి గొర్రె తోలుతో కప్పిన చెక్క పెట్టెలాంటి దీనిలో– తెడ్డువేసే వారితో సహా మొత్తం 20 మంది ప్రయాణించేందుకు వీలైన తొలి జలాంతర గమన వాహనం సిద్ధం చేశాడు.1776 సెప్టెంబరులో న్యూయార్క్ ఓడరేవులో మోహరించిన బ్రిటన్ యుద్ధనౌకలపై ‘దొంగదాడి’కి అమెరికా సిద్ధం కాగా, ప్రత్యర్థుల కళ్లు గప్పి, వాళ్ల ఓడలకు రంధ్రాలు చేసి, వాటిని ముంచెయ్యటం లక్ష్యంగా, యేల్ విశ్వవిద్యాలయం విద్యార్థి డేవిడ్ బుష్‌నెల్ పైకి కనబడకుండా తాబేలులా నీటిలోనే ప్రయాణించే ‘టర్టిల్’ను సిద్ధం చేశాడు. అమెరికాకు చెందిన రాబర్ట్ ఫల్టన్ 1798లో జలాంతర్గామి లోపలి గోడ చుట్టూ మరో పై గోడ నిర్మించి.. మధ్య ఖాళీలో నీరు నింపేలా బలాస్ట్ ట్యాంకులు అమర్చాడు. అమెరికా, రష్యాలు జలాంతర్గాములతోనే ప్రచ్ఛన్న యుద్ధం సాగించిన క్రమంలో... జలాంతర్గాములు డీజిల్ నింపుకోవటం కోసం పైకి రావడం వల్ల శత్రువుల కంటబడటం జరుగగా, ఆ ఇబ్బందిని అధిగమించ డానికి 1954లో అమెరికా మొట్టమొదటి సారిగా అణుఇంధనంతో నెలల తరబడి నీటిలోనే నడిచే ‘యుఎస్ఎస్ నాటిలస్’ను, ఆ తర్వాత బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ జలాంతర్గాములను రూపొందిం చింది. భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దు లను భద్ర పరచుటలో, అంతర్జాతీయ సంబంధాలను విస్తరిం చుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంతర్గాముల నుండి టార్పిడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ – ఐ ఎన్ ఏస్ షల్కి. 1967 లో డిసెంబర్ 8న భారత నౌకాదళంలో తొలి జలాంతర్గామి – ఐ ఎన్ ఏస్ కల్వరి ప్రవేశ పెట్ట బడింది.ప్రపంచంలో అమెరికా, రష్యా, చైనా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రే లియాతో పాటు భారత దేశం ఏడు దేశాలు అణుశక్తితో నడిచే జలాంతర్గాములను కలిగి ఉన్నాయి. కల్వరి తరగతి సబ్‌మెరైన్ ప్రాజెక్ట్–75లో జలాంతర్గామి తరగతికి చెందిన ఐఎన్ఎస్ కల్వరి, ఖండేరి, కరంజ్ జలాంతర్గాములను మన దేశంలో ఇప్పటికే ప్రారంభించారు. 2023 నవంబర్ చివరి వారంలో ఫ్రాన్స్‌కు చెందిన నావల్ గ్రూప్‌తో కలిసి ముంబయి లోని మజాగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ నిర్మించిన స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన జలాంత ర్గామి ఐఎన్ఎస్ వేలా నావిక దళంలోకి ముంబైలోని నావల్ డాక్‌యార్డ్‌లో చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ సమక్షంలో జలప్రవేశం చేసింది. భారత రెండో అణు జలాంతర్గామి ‘ఐఎన్ఎస్ అరిఘాత్’ 2024 ఆగస్టు 29న నౌకాదళంలో చేరింది. అలా కల్వరిని భారత నౌకాదళంలో ప్రవేశ పెట్టబడిన డిసెంబర్ 8న భారత నావికా దళం జలాంతర్గామి దినంగా జరుపు కుంటుంది.

# క్యారక్టర్ ఆర్టిస్టు ధర్మవరపు



ధర్మవరపు సుబ్రహ్మణ్యం (సెప్టెంబర్ 20, 1954 – డిసెంబర్ 7, 2013) తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ హాస్యనటుడు కమ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్. అయన సినిమా స్టార్ మాత్రమే కాదు, సీరియల్ ఆర్టిస్ట్ కూడా. టీవీ రంగం నుండి సినిమా రంగంలోకి ప్రవేశించాడు. 23 ఏళ్లలో వందలాది చిత్రాల్లో నటించాడు. వామపక్ష భావాలు కలిగిన సుబ్రహ్మణ్యం గతంలో ప్రజా నాట్యమండలి తరఫున ఎన్నో నాటకాలు, ప్రదర్శనలు ఇచ్చాడు. దూరదర్శన్ లో ప్రసారమైన ప్రముఖ రచయిత యర్రంశెట్టి సాయి రచించిన ఆనందో బ్రహ్మ ద్వారా గుర్తింపు పొందాడు. తద్వారా చిత్రరంగంలో ప్రవేశించి హాస్యపాత్రలో తనదైన ముద్ర వేశాడు. అంతేకాక దర్శకునిగా (తోకలేని పిట్ట) కూడా కొంత ప్రయత్నం చేశాడు. ఆయన 2004 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ విజయానికి తన వంతు కృషి చేశాడు. 2004 నుండి 2013 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా కొనసాగాడు. ధర్మవరపు సుబ్రహ్మణ్యం 1954 సెప్టెంబర్ 20 న ప్రకాశం జిల్లా లోని బల్లికురవ మండలం కొమ్మినేనివారి పాలెంలో ఓ వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. చిన్నప్పుడే తండ్రి చనిపోతే నలుగురు పిల్లలను ఆయన తల్లే పెంచి పెద్ద చేసింది. ఉన్నత పాఠశాల విద్యను అద్దంకిలోనూ, ఇంటర్ ఒంగోలు సి.ఎస్.ఆర్ శర్మ కళాశాలలోనూ చదివాడు. ఆ దశలోనే ఆయనకు ప్రజానాట్య మండలితో పరిచయం ఏర్పడింది. నాటకాల మీదే ఎక్కువ దృష్టి పెట్టడంతో ఇంటర్లో ఉత్తీర్ణులు కాలేదు. అమ్మ బాధ చూసి మళ్ళీ పట్టుదలగా సప్లిమెంటరీ పరీక్ష రాసి ఉత్తీర్ణుడయ్యాడు. తరువాత బీకాంలో చేరినా ఆయన మనసు సినిమాల వైపే ఉండేది. ఇంట్లో చెప్పకుండా మద్రాసు వెళ్ళి పోయాడు. అక్కడ అవకాశాలు రాకపోవడంతో మళ్ళీ సొంత ఊరుకు తిరిగి వచ్చాడు. మద్రాసు నుండి తిరిగి వచ్చి కొన్నాళ్ళు వ్యవసాయ పనుల్లో ఉండగా కొందరు మిత్రుల సలహా మేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాశాడు. అందులో ఉత్తీర్ణుడవడంతో హైదరాబాద్ లోని పంచాయితీ రాజ్ శాఖలో అధికారిగా ఉద్యోగం వచ్చింది. అక్కడ కొద్ది కాలం కుదుట పడ్డాక ఆయన దృష్టి మళ్ళీ నాటకాల వైపు మళ్ళింది. తరువాత ఆకాశవాణి కోసం కొన్ని రేడియో నాటకాలు రాశాడు. తరువాత దూరదర్శన్ లో తొలి తెలుగు ధారావాహిక అనగనగా ఒక శోభను ప్రారంభించారు. ఆ తరువాత మనసు గుర్రం లేదు కళ్ళెం, పరమానందయ్య శిష్యుల కథ ఆయనకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. దూరదర్శన్ లోని పాపులర్ సీరియల్ ఆనందో బ్రహ్మ ఆయనకు సినిమా పరిశ్రమలోకి రావడానికి మార్గం సుగమం చేసింది. ఈ సీరియల్ 1980 వ సంవత్సరంలో ప్రసారం చేయ బడింది. తద్వారా ఆయన తెలుగువారందరికీ చిరపరిచితుడయ్యాడు. దూరదర్శన్ లో ఉండగానే ఆయనకు జంధ్యాల సినిమా జయమ్ము నిశ్చయమ్మురాలో అవకాశం వచ్చింది. నటనలో తలమునకలై ఉండగానే తోక లేని పిట్ట అనే సినిమాకు దర్శకత్వం, సంగీత దర్శకత్వం వహించాడు. అయితే ఆ సినిమా ఆశించనంతగా ఆడక పోవడంతో మళ్ళీ దర్శకత్వ బాధ్యతల జోలికి పోలేదు. నువ్వు నేను, ధైర్యం చిత్రాల మొదలుకొని చాలా చిత్రాల్లో అధ్యాపక పాత్ర వేసి నవ్వించారు. అయితే ఆ పాత్రలను కించ పరిచే విధంగా మలుస్తూ ఉండటంతో క్రమంగా ఆ పాత్రలకు స్వస్తి పలికాడు. ఆయన నట ప్రస్థానంలో ఒక్కడు సినిమాలో చేసిన పాస్‌పోర్ట్ ఆఫీసర్ పాత్ర, వర్షం సినిమాలో వాతావరణ వార్తలు చదివే గాలి గన్నారావు, రెడీ సినిమాలో హ్యాపీ రెడ్డి అలియాస్ సంతోష్ రెడ్డి మొదలైన పాత్రలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఆలస్యం అమృతం సినిమాకు ఉత్తమ హాస్యనటుడిగా ,”నంది అవార్డు” అందుకున్నారు. ఆయన నటించిన చివరి సినిమా ప్రేమాగీమా జాంతానై విడుదల కాక ముందే తనువు చాలించాడు. అప్పటికే అనారోగ్యంగా ఉన్నప్పటికీ ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం మేరకు వికారాబాద్‌లో జరిగిన షూటింగ్‌కు హాజరైనాడు. అతను 2011 నుండి సాక్షి టివిలో రాజకీయ వ్యంగ్య కార్యక్రమం మరియు ‘డింగ్ డాంగ్’ ను నిర్వహించాడు.ఆరు నెలలుగా కాలేయ కేన్సర్‌తో బాధపడుతున్న ఆయన డిసెంబర్ 7, 2013 శనివారం రాత్రి 10.30 గంటలకు చైతన్యపురిలోని గీతా ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆచారి క్షమాపణ చెప్పాలి

## యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతూ అనిల్ గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏం మొహం పెట్టుకొని బిజెపి నాయకులు ర్యాలీలు చేస్తున్నారని ప్రశ్నించారు.ఎదుటి వారిపై వేలెత్తి చూపేముందు ముందు తమవీపుచూసుకోవాలన్నారు.2014 నుంచి నేటి వరకు కేంద్ర బిజెపి సర్కార్ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని తెలిపారు.మోదీకా. గ్యారెంటీలకి పంగనామం పెట్టినందుకా, నల్లధనం ఎంత తెస్తా అని ప్రజల చెవులలో పువ్వు పెట్టినందుకా, ఆ నల్లధనం తెస్తే ఒక్కొక్కరికి 15 లక్షలు వేయొచ్చని ఆశరేపినందుకా,బడ్జెట్ లో తెలంగాణ కి గుండుసున్నా ఇచ్చినందుకా, గత పదేళ్ళలో ఒక్క కేంద్ర విద్యాలయాలని తెలంగాణ కి ఇవ్వనందుకా, పియం కిసాన్ పేరుతో 2019 వరకే సగం ఇచ్చి తర్వాతి రైతులకి ఎగవేత పెట్టినందుకా దేనికోసం ర్యాలీ చేస్తున్నారో చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలోనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రుణమాఫీ చేసిందని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందిస్తుందని, 500 కే సిలిండర్ ఇస్తుందని, ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచడం జరిగిందని, వరి రైతులకు 500 బోనస్ ఇస్తుందని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ వారికి 48 గంటల్లోనే డబ్బులు వేస్తుందని, మహిళలకి ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తుందని తెలిపారు.రాష్ట్రం పీకల్లోతు అప్పుల్లో ఉన్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన టువంటి హామీలను ఒక్కొక్కటిగా అమలు పరిచే దిశగా పనిచేసు కుంటూ పోతుందని తెలిపారు.



కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకి అందిస్తుందని , రేవంత్ రెడ్డి నాయకత్వం పై ప్రజలకు పూర్తిస్థాయిలో నమ్మకం ఉందని తెలిపారు. నేడు జరిగినటువంటి బిజెపి ర్యాలీలో బిజెపి నాయకులు ఆచారి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఏ పని పాట లేకుండా ఆడవారు ఎర్ర బస్సులో ఎక్కి పట్నం తిరుగుతున్నారని మహిళలను అవమానపరిచే విధంగా మాట్లాడడం జరిగిందని,తక్షణమే మహిళ లోకానికి ఆచారి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్, తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దళపతి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అభినవ్ రెడ్డి, కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు, యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా,ప్రధాన కార్యదర్శి పురుషోత్తం,యువజన కాంగ్రెస్ వెల్దండ మండల ఉపాధ్యక్షులు మహేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు జంగయ్య గౌడ్ ,శ్రీహరి, కడ్తాల్ మండల్ ఉపాధ్యక్షులు సాయి, నాయకులు కురుమూర్తి, మల్లేష్ గౌడ్, శివ, ధర్మ, రమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లి లో మల్లికార్జున స్వామి శోభయాత్ర..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి లో ఆదివారం పర్వతాల మల్లిఖార్జున స్వామి శోభ యాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది షష్టి వారాల్లో భాగంగా మల్లిఖార్జున స్వామి శోభ యాత్ర ఎలాబోయిన వంశీయులైన నిర్వాహకులు పల్లకిలో స్వమి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ప్రతిష్టించి స్వామి వారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లడం అన్నావాయితీగా వస్తున్న సంప్రదాయం. డోలు వాయిద్యాలా మధ్య ఒగ్గు కళాకారుల విన్యాసాలు, మహిళల కోలాట నృత్యాల నడుమ కన్నుల పండువగా శోభ యాత్ర కొనసాగింది. నిర్వాహకులు ఎలాబోయిన అమ్మక్క తిరుపతి ఇంటి నుండి మల్లిఖార్జున స్వామి ఆలయం వరకు కొనసాగింది. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయంలో పునః ప్రతిష్టించారు. ఈ శోభ యాత్రలో మల్లిఖార్జున స్వామిని గ్రామస్తులు దర్శించుకున్నారు.

# 'నీరాజనం' పుస్తకావిష్కరణ



**( సంగారెడ్డి జిల్లా)** సాహిత్య రంజని సాహితి సంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణం సెయింట్ ఆంథోనిస్ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ప్రముఖకవి మహమ్మద్ షరీఫ్ రచించిన 'నీరాజనం' పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ తెలుగు శాఖ అధిపతి ఆచార్య కసిరెడ్డివెంకట్ రెడ్డి మరియు ప్రముఖ సహస్రవధాని దోరవేటి చెన్నయ్య, డాక్టర్. మలుగుఅంజయ్య, పూర్వ మండలవిద్యాదికారి అంజయ్య ఈ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా హాజరయ్యారు .వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కవులు, కళాకారులు తమతమ కవితగానంచేసినారుఇందులో భాగంగానే జహిరాబాద్ ప్రాంతకవులైన డా.పెద్దగొల్లనారాయణ,డాకూర్ జైపాల్ , ప్రభాకర్ ప్రాణ్ పాల్గోన్నారు.దోరవేటి చెన్నయ్య కవి సమ్మేళన నిర్వహణచేస్తు..కవులు ఈనాటి సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తమతమ రచనలతో చైతన్య పరుస్తూ నిత్యం ప్రజా శ్రేయస్సు కోరుతూ ఉండాలని కవులు కూడా తమ రచనలు నిరంతరం మెరుగుపరుస్తూ గోప్పగోప్ప రచనలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి పల్లెపెంటరెడ్డి ,పూసలలింగాగౌడు, సుబ్బలక్ష్మి,కోండాపూర్ లక్ష్మి,జవేరియా,నితిశ్ ,భానుప్రకాష్,లక్ష్మణ్, వివిధ ప్రాంతాల కవులు కళాకారులు మరియు సాహిత్యాభిమనులు తదితరులు పాల్గొన్నారు.

# మమ్మల్ని ఆదుకునే నాధుడే లేడు.. మొరపెట్టుకుంటున్నా రైతులు

**అగ్ని దారా న్యూస్. మందమర్రి మండలం. డిసెంబర్ 8.**

మందమర్రి మండలం, అందుగుల పేట గ్రామంలో శనివారం కురిసిన అకాల వర్షం కారణంగా.. దాదాపు 300 క్వింటాళ్ల వరి దాన్యం, వర్షపు నీరులో తడిచిపోవడంతో.. కౌలుకు తీసుకున్న రైతులు బాధాకరంలో మునిగిపోయారు. అందుగులపేట గ్రామంలో ఐకెపి సెంటర్ లేకపోవడం గమనార్థం. రైతులు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతులు మొరపెట్టుకున్నా రు. ఈ విషయం వెంటనే వ్యవసాయ శాఖ మరియు ఎమ్మెల్యే రైతుల సమస్య లను పట్టించుకోని,తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.అకాల వర్షాలతో రైతన్న అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వారిని ఆదుకొని న్యాయం చేయాలని



రైతుల డిమాండ్ చేశారు.

# మల్లికార్జున స్వామినీ దర్శించుకున్న శ్రీనుబాబు

**అగ్నిధార న్యూస్ కమాన్ పుర్ :** కమాన్ పూర్ మండలములోనీ జూలపల్లి గ్రామములో శ్రీ మల్లికార్జున స్వామి షష్టి వారల సందర్భంగా పర్వతాల మల్లికార్జున స్వామి వారి పల్లకి శోభాయాత్ర కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్న, దుద్దిల్ల శ్రీనుబాబు–మల్లికార్జున స్వామివారి పల్లకి శోభాయాత్ర లో పాల్గొన్న ప్రజల యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న శ్రీను బాబు,–మల్లికార్జున స్వామి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీను బాబు



అన్నారు. –అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్వాహకులు మల్లికార్జున స్వామి వారి చిత్రపటాన్ని దుద్దిల్ల శ్రీను బాబు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మాహా సభల గోడ పత్రిక ఆవిష్కరణ



## సిపిఎం జిల్లా నాయకులు ఆంజనేయులు,కిషోర్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణలోని సిపిఎం కార్యాలయంలో,మాహా సభల గోడ పత్రిక ఆవిష్కరించడం జరిగింది.ఈనెల 14,15,తేదీలలో అచ్చం పేట పట్టణంలో జరిగే జిల్లా మాహా సభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు ఆంజనేయులు కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,సిపిఎం జిల్లా మాహా సభలను జయప్రదం చేయాలని దానికి సరి పడ ఏర్పాట్లు జరుగ్నున్నాయని అయన అన్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో,సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోనీ ఇంద్రనగర్ 21 వ వార్డులో పలు కలని లలో వేసిన సిసి రోడ్లను స్థానిక కౌన్సిలర్ సైదులు గౌడ్ తో కలిసి పరిశీలించారు.అనంతరం కాలనీలో ఉన్న సమస్యల ను తిరిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో, కాలనీ యువకులు తది తరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెంకటపూర్ గ్రామానికి చెందిన గొర్రె ఎల్లమ్మ వృద్ధాప్యంతో మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000(మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం స్థానిక నాయకులు ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, వెల్జాల్ ఉపసర్పంచ్ అజీజ్ గారు, సత్యం రెడ్డి, సోప్పరి రాము,ఢిల్లి లక్ష్మీనారాయణ, గొర్రె కృష్ణయ్య, తాండ్ర శ్రీను, పబ్బతి రాజు, గొర్రె రాములు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విటమిన్స్ ఉన్న దాన సరఫరా చేయాలి





## . మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలోనీ శ్రీకృష్ణ పశువుల దానా షాప్ ను కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ పరిశీలించారు. రైతులకు నాణ్యమైన దాన అందించాలని సూచించారు. అదేవిధంగా కల్వకుర్తి రైతాంగానికి విజయ డైరీ పాల ఉత్పత్తిదారుల రైతులకు సకాలంలో బిల్లులు అందించాలని రైతులు పాల ఉత్పత్తిపై ఆధారపడి ఉన్నారు. కాబట్టి మరోసారి పాల బిల్లుల కోసం తెలంగాణ పాడి పరిశ్రమ విజయ డైరీ చైర్మన్ తో మాట్లాడి సకాలంలో పాల బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం లచ్చ పురం,గుండాల ,గ్రామ సమీపంలో కె ఎల్ ఐ డి 82 కాల్వకు గండి పడడంతో ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగింది.కాల్వను జేసిబి తో పూడ్చి సాగు నీరు వృధా కాకుండా చేస్త అన్నారు.ఈ కార్యక్రమంలో,మీసాల అంజయ్య, తానేష్ యాదవ్, లచ్చిరాం నాయక్, సుధీర్ నాయక్, శీను నాయక్ రైతులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి..!

## మంథని డివిజన్ వెలమ సంఘం గౌరవ అధ్యక్షులు ఇనగంటి మురళీ మనోహర్ రావు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంథని డివిజన్ వెలమ సంఘం గౌరవ అధ్యక్షులు ఇనగంటి మురళీ మనోహర్ రావు డిమాండ్ చేశారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వెలమ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినెలా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల వెలమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అవసరమైతే షాద్ నగర్ ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం, అసెంబ్లీని సైతం ముట్టడించాడానికి వెనుకాడేది లేదని హెచ్చరించారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కల్వకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కాటిక నరేష్ ముదిరాజ్ గారాల పుత్రుడు తొట్టెల మహోత్సవ కార్యక్రమానికి హాజరైన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమనగలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య, నరసింహారెడ్డి, పెరుమాండ్ల సురేష్, మల్లేష్ , తుమ్మ నరసింహ, పుట్ట పాండు చేతుల మీద కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కొండగట్టులో రోడ్డు ప్రమాదం



### నలుగురు మృతి

**అగ్నిదారన్యూస్:ఎండపల్లి :** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు లో కొత్త కార్ పూజ కోసం వచ్చి వెళుతున్న కారు,పల్నాడు జిల్లాలో ఆదివారం రోజు ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి సమీపంలో చెట్టును ఓ కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురికి గాయాల య్యాయి. దీనిపై స్థానికులు పోలీ సులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను చికిత్స నిమిత్తం పిడుగు రాళ్ల ఆసుపత్రికి తరలిం చారు.మృతులు నెల్లూరు జిల్లా కావలి మండలం సిరిపురం వాసులుగా పోలీసులు గుర్తించారు. మృతులు తుళ్లూరి సురేష్, వనిత, యోగులు, వెంకటేశ్వర్లు అని పోలీసులు తెలిపారు. శనివారం తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుందని చెప్పారు. కొత్తకారుకు పూజలు చేయించేందుకు వీరంతా కొండగట్టుకు వెళ్లారని వివరించారు.

అతివేగమే ప్రమాదానికి కారణంగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నా రు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# మా దళం గళంమే మాబలం



### బి ఆర్ ఎస్ వి వనపర్తి జిల్లా అధ్యక్షుడు హేమంత్

**వనపర్తి విద్యావిభాగం డిసెంబర్ 8:** వనపర్తి జిల్లా కేంద్రంలోని గురుకుల హాస్టల్లో తనిఖీ బాటా కార్యక్రమంలో బయటపడిన లోపాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం చేయడానికి మా దళం మా గళం మా బలం వల్ల మాత్రమే సాధ్యమవుతుందని సాధ్యమవుతుందని బి ఆర్ ఎస్ వి విద్యార్థి నాయకులు ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు.గత వారం రోజులుగా గురుకుల బాటకు సంబంధించి బిఆర్ఎస్వి వనపర్తి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్, కార్యక్రమ నిర్వాహక అధ్యక్షుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో వనపర్తిజిల్లా లో ఉన్న అన్ని ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాలు కేజీబీవీ, మహాత్మ జ్యోతి రావుపూలే పాఠశాలలను సందర్శించి అక్కడున్నటువంటి ఆహార నాణ్యత లోపాలను దాన్యాగారాలను,కూరగాయలన్నింటినీ పరిశీలించి వాటి అవకతవకలను ఒక నివేదికగా తయారుచేసి దానిపై కఠిన చర్యలు తీసుకుని ఈ నివేదికను అధికారులదృష్టికి తెచ్చి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగాను రానున్న రోజుల్లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యాన్ని ఎండగడుతా మని వారన్నారు, బిఆర్ఎస్వి ఒకదళంగా గళంవిప్పి బలంగా మారి స్థానిక ఎమ్మెల్యేలను రాష్ట్ర మంత్రులను ఎక్కడ తిరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకట్ట వేస్తామనివారన్నారు.హాస్టల్లో ఇంత అద్వాన్నంగా ఉండడానికి 100% కాంగ్రెస్ ప్రభుత్వ మే విఫలంఅని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి గురుకుల బాట వనపర్తి ఇంచార్జ్ శివ ప్రసాద్, బి ఆర్ ఎస్ వి రాష్ట్రనాయకులు శ్రవణ్ కుమార్ ,మైనారిటీ నాయకులు ముద్దసీర్, అబ్దుల్ అలీమ్ ,సంచాలకులు అమరేందర్ , లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్,అఖిలేందర్ ,నాగరాజు ,మన్సూర్ ,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 6 అబద్ధాల హామీలు ఇచ్చి 66 మోసాలు చేసింది

### జాతీయ మాజీ బి సి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై కల్వకుర్తి బిజెపి అసెంబ్లీ ఆధ్వర్యంలో, బిజెపి జాతీయ నాయకుడు, మాజీ జాతీయ బీసి కమిషన్ సభ్యుడు శ్రీ తల్లోజు ఆచారి అధ్యక్షతన, కల్వకుర్తి పట్టణం లో జరిగిన "బైక్ ర్యాలీ సభ"కు బిజెపి నాయకులు అభిమానులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆచారి మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తానని నమ్మించి, అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ప్రజా వ్యతిరేఖ విధానాలతో పాలన కొనసాగిస్తోంది. 6 గ్యారంటీల పేరుతో, అమలు కాలేని అబద్ధపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.భారతీయ జనతాపార్టీ కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలపై చార్జీషీట్.డిండి ప్రాజెక్ట్ ద్వార నీటిని నల్గొండ తరలించే మార్గంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించలేదు.గోకారం చెరువును, రిజ ర్వయర్ గా మారుస్తానని చెప్పి చెరువును కూల్చి వేసినారు, రిజర్వయర్ పనులు ప్రారంభించలేదు. కె.ఎల్.ఐ ద్వారా నాగిళ్ళ వరకు పనులు ప్రారం భించాలేదు. పంట పొలాలకు నీళ్ళు ఇవ్వలేదు.

కె.ఎల్.ఐ. క్రింద భూములు కోల్పోయిన రైతులకు ఇంకా పూర్తి స్థాయిలో నగదు చెల్లించలేదు.ఎల్లికట్ట నుండి కల్వకుర్తి మరియు నాగర్ కర్నూల్ రోడ్డువరకు పాడైన బి టి రోడ్డును రిపేర్ చెయ్యలేదు.అన్ని మండలాల్లో పాడైన బి టి రోడ్లను మరమత్తు చెయ్యలేదు.పాడి రైతులకు బకాయిలు మరియు ఇన్సెంటివ్ ఇవ్వలేదు.ఆమనగల్ లో ఆర్ డి ఓ మరియు ఆర్ టి ఓ సబ్ రిజిష్టర్ ఎ సి పి అర్ ఎన్ బి ఇరిగేషన్ కార్యాలయాలు ఏర్పాటుచెయ్యలేదు.ఆమనగల్ లో అసంపూర్తిగా ఉన్న జూనియర్ కాలేజీ, మిని ట్యాంక్ బండ్, మార్కెట్ యార్డులోని గోదాములను పూర్తి చెయ్యలేదు. ఇర్విన్, వెల్జాల, గట్టు ఇప్పలపల్లి, రఘుపతిపేట గ్రామాలను మండలాలుగా చెయ్యలేదు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మంచినీటి, మరుగు దొడ్ల వసతి కల్పించలేదు.

కల్వకుర్తి నియోజకవర్గంలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు లేవు. డబల్ బెడ్రూంల జాడెలేదు.కల్వకుర్తి లో 100 పడకల ఆసుపత్రి పనులు ఇంకా ప్రారంభించలేదు. నర్సంపల్లి నుండి కొత్తపల్లి వెళ్ళె వాగులో బ్రిడ్జి నిర్మాణం చెయ్యలేదు. విఠాయిపల్లి నుండి చెన్నారం మీదగా చుక్కాపూర్ వరకు రోడ్డు వెయ్యలేదు.కంటోనిపల్లి, రాచూర్ ల నుండి వెల్దండ వరకు బి టి రోడ్డు వెయ్యలేదు.ఇంకా అనేక సమస్యలు సంవత్సరం గడుస్తున్నా రూపుదిద్దుకోకపోవడానికి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి అసమర్థతనే కారణం.కాంగ్రెస్ వైఫల్యాలు, దుష్పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం బి.జె.పి చేసే పోరాటలలో అండగా నిలుద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో, బి జే పి సీనియర్ నాయకుడు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, జిల్లా నాయకులు దుర్గ ప్రసాద్,కృష్ణ గౌడ్,రాఘ వేందర్ గౌడ్,శేఖర్ రెడ్డి,మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు బోడ నరసింహ, బండేలా రామచంద్ర రెడ్డి, బి జే వై ఎం కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడు మాయని రాజశేఖర్,బాబీ, బి జే వై ఎం నాయకులు, ఎబివిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇంటర్నెట్ సేవలను టీ - ఫైబర్ ద్వారా అందిస్తాం

**- రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు**

**- ఇంటి నుంచే 150 రకాల పౌర సేవలు అందించేందుకు మీ సేవ యాప్ సిద్ధం**

**- పైలెట్ ప్రాజెక్టు కింద 3 గ్రామాలలో సేవలు ప్రారంభం**

**- టీ- ఫైబర్ యాప్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు**





**అగ్నిధార న్యూస్ మంథని :** రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం మంత్రి డి. శ్రీధర్ బాబు హైదరాబాద్ లో టీ – ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తో కలిసి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ముత్తారం మండలం అడవి శ్రీరాం పూర్ గ్రామ పంచాయతీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు సమీక్షంలో ఐటీ పరిశ్రమల శాఖ మన రాష్ట్రంలో 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్, గ్లోబల్ ఎన్విరాన్మెంట్, లెన్స్ కార్ట్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...పజలకు అందించే టి-ఫైబర్ యాప్ ద్వారా టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ టీవీ , కంప్యూటర్ వంటి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా 3 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్, ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించామని, ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు. టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు. మీ సేవా ద్వారా 150 రకాల పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ సిద్ధం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో క్యూఎస్కే లను ఏర్పాటు చేయనుందని అన్నారు. షాపింగ్ మాల్స్ మెట్రో స్టేషన్లు సమీకృత కలెక్టరేట్లు, ఇతర ప్రాంతాలు ఇంటరాక్టివ్ క్యూఎస్కే ద్వారా ప్రజల పౌర సేవలు పొందవచ్చని, దరఖాస్తు నింపడం చెల్లింపులు చేయడం సర్టిఫికెట్ ప్రింట్ తీసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు.మీ సేవలో ప్రభుత్వం కొత్త సర్వీసులు చేర్చిందని, పర్యాటకశాఖ హోటల్స్, పర్యాటక ప్యాకేజీల బుకింగ్, దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వయో వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ సర్టిఫికెట్ల జారి, అటవీ శాఖకు సంబంధించి వన్యప్రాణుల బాధితులకు సహాయం కొత్తవి జారి, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు తరలించేందుకు అనుమతులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... పైలెట్ ప్రాజెక్టు కింద ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, మంథని ఆర్డీవో సురేష్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కమీషనర్లను నియమించాలని ఎమ్మెల్సీకవిత కు వినతి



**అగ్ని ధార న్యూస్ హైదరాబాద్ జిల్లా :** హైదరాబాద్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్, జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం – 2005 కమిషనర్లను నియమించాలని ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు,రేపు జరిగే శాసనమండలి సమావేశాలలో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని ప్రస్తావిస్తానన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టిఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం

## ఎమ్మెల్యే మేఘారెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా గ్రంధాలయము లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవిలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఒక్కరోజే 136 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవంలు చేసినట్లు ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా ఆయన వనపర్తి నియోజకవర్గం లో చేసిన పలు అభివృద్ధి పనులను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన అన్ని పనులను ఒక్కొక్కటి నెరవేరుస్తూ వస్తుందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినప్పటికీ ఇచ్చిన మాట కొరకు నిలబడి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిటినీ అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహములకు 200 యూనిట్ల




వరకు ఫ్రీ కరెంటు, వరి పండించే రైతులకు 500 రూపాయల బోనస్, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతులకు ఉచిత కరెంటు, ఉచిత బియ్యం, 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ అమలుపరుస్తున్నామని అన్నారు. వనపర్తి నియోజకవర్గం లో గత సంవత్సరం కాలంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

నేడు వనపర్తి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశామని అందులో ప్రధానంగా పట్టణంలో మంచినీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చిట్యాల రోడ్డు పాత ట్యాంకు దగ్గర, కర్నూల్ రోడ్ నందు జంగాల గుట్ట దగ్గర మంచినీటి ట్యాంకుల కోసం శంకుస్థాపన చేసినట్లు, ఇవి పూర్తి అయితే వనపర్తి పట్టణంలో మంచినీటికి ఎటువంటి ఇబ్బంది ఉండదనీ అన్నారు. కోటి పది లక్షల రూపాయలతో జిల్లా గ్రంథాలయాములో మొదటి అంతస్తు నిర్మాణం, మూత్రశాలల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళలకు ఇందిరా శక్తి భవనం 5 కోట్ల రూపాయలతో నిర్మించనున్నట్లు చెప్పారు. పట్టణంలో పలు వార్డులలో 50 కోట్లతో సిసి రోడ్ల కొరకు శంకుస్థాపన చేసినట్లు ఇవి పూర్తి అయితే పట్టణం మరింత శోభయానయంగా తయారవుతుందన్నారు. రాబోయే కాలంలో వనపర్తి నియోజకవర్గం వనపర్తి జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పలు ప్రణాళికలు రూపొందించామని అన్నిటినీ నెరవేరుస్తామని అన్నరు.

# చెట్లు కూలిపోవడానికి... భూ కంపానికి లింక్

**వరంగల్ :** తెలంగాణలోని ములుగు జిల్లా మేడారం కేంద్రంగా బుధవారం ఉదయం భూకంపం సంభవించింది. 7:27 గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూకంపం రాగా, భూమి లోపల దాదాపు 40 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ ప్రకటించింది. హైదరాబాద్ నగరానికి 219 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంప కేంద్రం ఉంది. భూకంప ప్రభావంతో ములుగు, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, వరంగల్, విజయవాడ, నందిగామ సహా చాలా ప్రాంతాల్లో భూమి కంపించింది. కొన్నిచోట్ల ప్రకంపనలు ఎక్కువగా ఉండగా, కొన్నిచోట్ల స్వల్పంగా గుర్తించినట్లు అక్కడి ప్రజలు బీబీసీ తెలుగు సోషల్ మీడియా పేజీల్లో కామెంట్లు చేశారు. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతా ల్లోనూ స్వల్పంగా భూ ప్రకంపనలు వచ్చాయి. ములుగు జిల్లా తాడ్వాయి అటవీ ప్రాంతంలో ఆగస్టు 31న భారీ వర్షం వచ్చి వేలాది చెట్లు నేలకూలాయి. అప్పుడు జరిగిన విధ్వంసానికి, ఇప్పుడు వచ్చిన భూకంపానికి ఏదైనా సంబంధం ఉందా? ఏపీ, తెలంగాణలో ఈ స్థాయిలో భూకంపం రావడానికి కారణం ఏమిటి? గతంలో ఈ స్థాయిలో భూకంపం ఎప్పుడు వచ్చింది? దీనిపై శాస్త్రవేత్తలు ఏమంటున్నారు? ములుగు జిల్లా తాడ్వాయి అటవీ ప్రాంతంలో ఆగస్టు 31న ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆ సమయంలో 80 వేలకు పైగా చెట్లు నేలకూలినట్లుగా అటవీ శాఖ అధికారులు అంచనా వేశారు. తాజా భూకంప కేంద్రం ములుగుకు సమీపంలోని మేడారంలో ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ గుర్తించింది. అప్పుడు జరిగిన విధ్వంసానికి, ఇప్పుడు వచ్చిన భూకంపానికి సంబంధం ఉందని చెప్పడం సరికాదని నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ దవులూరి శ్రీనగేశ్ చెప్పారు. తుపాను లేదా భారీ వర్షాలు వాతావరణంపై ఆధారపడి ఉంటాయి. భూ ప్రకంపనలు అనేవి భూమిలోపల కొన్ని వందల కిలోమీటర్ల నుంచి వచ్చే కన్వెక్షన్ కరెంట్స్ కారణంగా ఏర్పడతాయి. ఈ రెండూ పూర్తిగా విరుద్ధమైనవి. ఒక శాస్త్రీయ నిర్ధరణ లేకుండా అప్పట్లో వేల చెట్లు కూలడానికి.. ఇప్పుడు వచ్చిన భూకంపానికి సంబంధం ఉందని చెప్పలేం. ఈ రెండు ఘటనల మధ్య మూడు నెలల వ్యత్యాసం ఉంది. ఇప్పుడు భూకంప కేంద్రం 40 కిలోమీటర్ల లోతులో ఉంది. అప్పట్లో వర్ష ప్రభావం అనేది భూమికి 5 కిలోమీటర్లపై ఎత్తులో వచ్చింది. రెండింటినీ పోల్చుకుంటూ అప్పటి విధ్వంసం వల్లే ఇది వచ్చిందని చెప్పడానికి లేదు" అని చెప్పారాయన. హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలోని ఎర్త్‌క్వేక్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ రామంచర్ల కూడా ఇలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "అప్పుడు చెట్లు



కూలిపోవడం, ఇప్పుడు భూకంపం రావడం అనేది పూర్తిగా యాదృచ్ఛికం. ఈ రెండింటినీ పోల్చలేం" అని ప్రొఫెసర్ ప్రదీప్ చెప్పారు. దాదాపు 55 ఏళ్ల కిందట భద్రాచలంలో వచ్చిన భూకంపం కూడా ప్రస్తుత భూకంపం స్థాయిలోనే వచ్చిందని శ్రీనగేశ్ చెప్పారు. "అప్పట్లో భద్రాచలం కేంద్రంగా వచ్చిన భూకంపం రిక్టర్ స్కేలుపై 5.7గా నమోదైంది. మళ్లీ ఆ స్థాయిలో ఇన్ని సంవత్సరాల తర్వాత భూమి కంపించింది. అందుకే ప్రకంపనలు ఎక్కువగా వచ్చాయి. భద్రాచలంలోని అప్పటి భూకంప కేంద్రానికి వాయువ్య దిశలో 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న మేడారంలో ఇప్పుడు భూకంపం వచ్చింది" అని శ్రీనగేశ్ వివరించారు. అప్పట్లో భద్రాచలంలో వచ్చిన భూకంపం కేంద్రం భూమికి దాదాపు పది కిలోమీటర్లు భూమి లోతులో ఉందని సైన్స్ డైరెక్ట్ జర్నల్‌లో ప్రచురితమైన వ్యాసం ద్వారా తెలుస్తోంది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వరంగల్, ములుగు, ఖమ్మం, భద్రాచలం, విజయవాడ ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. వరదల ప్రభావంతో భూకంపాలు వస్తాయని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని శ్రీనగేష్ ఖండించారు. గోదావరి రిఫ్ట్ అనేది ప్రాణహిత-గోదావరి పరివాహక ప్రాంతమని, ఈ ప్రాంతంలో భూమి పొరల్లో తరచూ సర్దుబాట్లు జరుగుతుంటాయని, అందువల్ల భూకం పాలు సంభవిస్తుంటాయని చెప్పారు శ్రీనగేశ్. "భూమిలో ప్రధానంగా 16 రకాల పలకలు ఉంటాయి. ఇవి ప్రతిరోజూ వివిధ దిశల్లో పయనిస్తుంటాయి. ప్రస్తుతం భారత దేశం ఉన్న ఫలకం ఉత్తర దిశలో ఏటా 5 సెం.మీ. పయనించి ఆసియా పలకతో ఢీకొంటుంది. ఈ ఢీకొనే క్రమంలో ఏర్పడే ఒత్తిడి పలక లోపలికి విస్తరించి, ఎక్కడైతే భూమి లోపల పొరలు/పగుళ్లు లేదా ఫాల్ట్స్ ఉంటాయో అక్కడికి చేరుతుంది. అలా వందల సంవత్సరాల పాటు ఒత్తిడి పెరిగిన తర్వాత, ఆ ఒత్తిడి భూమి లోపల ఉన్న రాళ్ల శక్తిని అధిగమించినప్పుడు పొరల్లో కదలికలు వచ్చి భూకంపం సంభవిస్తుంది" అని చెప్పారు శీనగేశ్. భూకంప తరంగాలు ఉత్పన్నమై వివిధ దిశల్లో పయనించేటప్పుడు వాటి ప్రభావం తెలుస్తుందని చెప్పారాయన. ఎక్కడో ములుగు జిల్లాలోని మేడారంలో భూకంపం వస్తే ఆ ప్రకంపనలు మేడారం నుంచి సుమారు 280 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ వరకు విస్తరించాయి. మరోవైపు మేడారం నుంచి సుమారు 230 కిలోమీటర్ల దూరంలోని రాజమండ్రిలోనూ ప్రకంపనలు వచ్చినట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. అంత దూరం వరకు ప్రకంపనలు ఎందుకు వచ్చాయని పరిశీలిస్తే.. 'భూమిలో 40 కిలో మీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉండటంతో ఆ ప్రభావం (కోన్ ఆఫ్ ఇన్ఫ్లూయెన్స్) చాలా దూరం వరకు ఉంటుంది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రకారం, భూకంప ముప్పు తీవ్రత అంచనాల ఆధారంగా భారత్‌ను మొదట్లో అయిదు జోన్లుగా విభజించారు. 1993లో వచ్చిన లాతూర్ భూకంపం తర్వాత జోన్-1ను జాబితా నుంచి శాస్త్రవేత్తలు తొలగించారు.

# కాంగ్రెస్ మాత విగ్రహాన్ని సెక్రటేరియట్‌లో కాదు.. గాంధీభవన్‌లో పెట్టుకోండి

నిత్యం కేసీఆర్ నామస్మరణ చేస్తున్నదే సీఎం రేవంత్ రెడ్డి అని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రజల మనసుల్లో ఉన్నారని తెలిపారు. నరసింహస్వామిలాగా ఎప్పుడూ కేసీఆర్ బయటకు వస్తారో అని రేవంత్ రెడ్డి భయపడుతున్నారని పేర్కొన్నారు. నల్గొండలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్చడంపైనా విమర్శలు గుప్పించారు. అది తెలంగాణ తల్లి విగ్రహం కాదని.. కాంగ్రెస్ మాత విగ్రహమని అన్నారు. కాంగ్రెస్ మాత విగ్రహాన్ని సెక్రటేరియట్‌లో పెట్టడాన్ని తాము వ్యతిరేకిస్తున్నా మని తెలిపారు. కావాలంటే ఆ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో పెట్టుకోవాలని సూచించారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వెనుకబడిందని జగదీశ్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో జిల్లాను సస్యశ్యామలం చేసినందుకు గర్వపడుతున్నానని అన్నారు. 2014లో ఉన్న 7వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని 24వేల మెగావాట్లకు పెంచిన ఘనత కేసీఆర్‌దే అని కొనియాడారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను అడ్డుకుంటామని ఆనాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రగల్భాలు పలికారని గుర్తుచేశారు. నిన్న జరిగిన ఆ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ఎక్కడ అడ్డుకుంటాడో అని భయపడ్డానని తెలిపారు. పవర్ ప్లాంట్‌ను



అడ్డుకోనందుకు కోమటిరెడ్డికి ధన్యవాదాలు అని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీ, బ్రాహ్మణవెల్లంల లకు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే నిధులు మంజూరు చేసినట్లు జగదీశ్ రెడ్డి తెలిపారు. . కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలకు ఏం లాభం జరగలేదని.. మంత్రుల జేబులు మాత్రం నిండాయని జగదీశ్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో 5 లక్షలకు పైగా బోరుబావులు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన ఉచిత కరెంటుతో అధికంగా లాభపడ్డది నల్లగొండ జిల్లానే అని చెప్పారు. అదే కాంగ్రెస్ ఏడాది కాలంలో రైతుబంధు, బీమా, రుణమాఫీలో నల్గొండ తీవ్రంగా నష్టపోయిందని అన్నారు.

రాష్ట్రంలో రైతులకు ఎగ్గిట్టింది 30 వేల కోట్లు అయితే.. ఇచ్చింది కేవలం 12 వేల కోట్లు మాత్రమే అని తెలిపారు. ఎక్కడా పూర్తిగా రుణమాఫీ జరగలేదని అన్నారు. దీన్ని లెక్కలతో సహా బయటపెడతానని స్పష్టం చేశారు. నల్గొండలో సీఎం పర్యటనలో మూడు బూతులు ఆరు ఏతులు తప్పా ఇంకోటి లేదని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. తమ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గతేడాది ట్రయల్ రన్ చేసిన దాన్నే.. సీఎం రేవంత్ రెడ్డి నిన్న మళ్లీ ట్రయల్ రన్ చేశారని తెలిపారు. కేసీఆర్ హయాంలో చేపట్టి పూర్తికావచ్చిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, మెడికల్ కాలేజీ, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. తాము శంకుస్థాపన చేసిన పథకాలనే కాంగ్రెస్ నాయకులు ఓపెన్ చేస్తున్నారని జగదీశ్ రెడ్డి తెలిపారు. కొత్తగా ఒక్క పని చేసే సత్తా కాంగ్రెస్ నాయకులకు లేదని అన్నారు. దమ్ముంటే శంకుస్థాపనలు చేసి.. పనులు పూర్తి చేయాలని సవాలు విసిరారు. దీనిపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వేటాడుతానని అన్నారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని తెలిపారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ నాయకుల జేబులు మాత్రమే నిండాయని విమర్శించారు.

# పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మేనకోడలు శరణ్య(గీతాశ్రీ) వివాహం వై.మహేష్ తో నాగవరం సితార గ్రాండ్ లో జరిగింది,ఇట్టి వివాహానికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డివధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వనపర్తి మాజీ మార్కెట్ ఛైర్మన్ లక్ష్మారెడ్డి తమ్ముడి కూతురు వర్శిక కు రాజీవ్ రెడ్డితో వివాహము పాలమూరు బృందావన్ గార్డెన్స్ లో జరిగింది. ఇట్టి వివాహానికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు.

ఆయన వెంట మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,రాళ్ళ.కృష్ణయ్య, బాలీశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లులో వణుకుతున్న జనం

### దోపిడీలు..హత్యలు... మానభంగాలు

**వరంగల్ :** వరంగల్.. ప్రశాంతతకు మారుపేరు. కానీ అది ఒకప్పుడు. ఇప్పుడు సీన్ మారింది. కారణాలు ఏమైనా క్రైమ్ రేట్ పెరిగిపోతోంది. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలతో ఓరుగల్లు ప్రజలు వణికిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఘటనలు జరగడంతో భయాందోళనకు గురవుతున్నారు. వరంగల్ నగర రూపురేఖలు మారిపోతున్నాయి. ఊహించని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం కావడంతో.. ప్రభుత్వం వరంగల్‌పై ఫోకస్ పెట్టింది. భారీగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తోంది. ఈ నేపథ్యంలో.. వరుసగా జరుగుతున్న నేరాలు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నాయి. గతంలో జరిగినా.. వాటిని పోలీసులు ఛేదించారు. కానీ.. ఇటీవల జరుగుతున్న నేరాలు పోలీసులకు సవాల్‌గా మారాయి. ఎవరు ఎందుకు హత్య చేస్తున్నారో.. ఎవరిని చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. కొన్నిసార్లు అసలు హతుడు ఎవరు.. నిందితుడు ఎవరనేది కనుక్కోవడం సవాల్‌గా మారింది.

**ఇటీవల జరిగిన హత్యలు..**

ఈనెల 3న హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ రాజమోహన్‌ను.. అత్యంత దారుణంగా చంపేశారు. తన కారులోనే తాళ్లతో కట్టేసి కత్తులతో పొడిచి హత్య చేశారు. ఈనెల 3న కాజీపేటకు మాలకొండయ్య అనే 70 ఏళ్ల వృద్ధుడిపై కత్తితో దాడి జరిగింది. దుండగులు మాలకొండయ్య కొడుకుపైనా పెట్రోల్ ప్యాకెట్లను విసిరారు. ఇది పక్కగా ప్లాన్ ప్రకారం జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల పరకాల మండలంలోని కొకొండ గ్రామానికి చెందిన మేకల యుగంధర్(35)ను అత్యంత దారుణంగా గొడ్డళ్లతో నరికి చంపారు. చెన్నారావుపేట మండలం పదహారు చింతల్‌తండాలోని బానోతు శ్రీనివాస్ (40) బానోతు సుగుణ(35) దంపతులను ఓ యువకుడు దారుణందా నరికి చంపాడు. దీనికి ప్రేమ, పెళ్లి కారణం. గత ఏడాది డిసెంబర్‌లో కాజీపేటలోని రహమత్‌నగర్‌కు చెందిన కన్నె విజయ(68)ను హత్య చేశారు. ఇంటికి సమీపంలో రోడ్డుపై ఆమె విగతజీవిగా పడి ఉంది. బ్యాంక్ చోరీ..రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంకులో భారీ చోరీ జరిగింది. బ్యాంకులోని లాకర్ను తెరిచి రూ.19 కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఆధారాలు దొరక్కుండా సీసీ కెమెరాల హార్డిస్క్ కూడా ఎత్తుకెళ్లిపోయారు.

**అత్యాచారం..**

హనుమకొండకు సమీపంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన సుమన్ అనే యువకుడు.. జులై 20న ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడి చేసేందుకు ప్రయత్నించాడు. భయాందోళనకు గురైన బాలిక దుండగుడి చేతిని కొరికి తప్పించుకుంది. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కారణాలు ఏంటీ..

ఇటీవల జరిగిన, గతంలో జరిగిన హత్యలకు ప్రధానంగా మూడు కారణాలు ఉన్నట్టు పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ఎక్కువగా ఆర్థికపరమైన వివాదాలతోనే నేరాలు జరుగుతున్నాయని.. ఓ ఏసీపీ 'హిందుస్తాన్ టైమ్స్ తెలుగు'తో చెప్పారు. ఆ తర్వాత అక్రమ సంబంధాలు, ప్రేమ వ్యవహారాల కారణంగా క్రైమ్ జరుగుతున్నట్టు వివరించారు. వీటి కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు

## దొంగ మల్లన్న జాతరకు వేళాయెరా

**కరీంనగర్ :** దేవుడిని భక్తితో కొలుస్తాం... కోరిన కోరికలు తీర్చాలని ఆరాధిస్తాం. కానీ జగిత్యాల జిల్లాలో దేవున్ని దొంగ మల్లన్నగా భావిస్తూ పూజిస్తారు. షష్టి మల్లన్నగా కొలుస్తారు. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల పాలిట కొంగుబంగారంగా ఇలవేల్పుగా విరజిల్లుతున్న దొంగమల్లన్న జాతర ప్రారంభమైంది. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో శ్రీమల్లికార్జునస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే దొంగమల్లన్నగా.. షష్టి మల్లన్నగా పూజలు అందుకుంటున్నారు. ఏటా మార్గశిర మాసం శుద్ధపంచమితో మొదలుకొని షష్టిఏడు వారాలపాటు భక్తుల పాలిట ఇలవేల్పుగా విరజిల్లుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఉత్తరాన 62 కిలోమీటర్ల దూరంలో.. జగిత్యాల జిల్లాకు తూర్పున 12 కిలోమీటర్ల దూరంలో స్వామివారి ఆలయం ఉంది. ఈనెల 6 నుంచి 30 వరకు ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయి. భక్తిశ్రద్ధలతో దండివారంతో బోనాలు సమర్పిస్తారు. ఆలయంలో ఏటా మార్గశిరమాసం శుద్ధ పంచమి రోజున మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం, దండివారం జాతర, నాగవెల్లితో మహావైభవంగా ప్రారంభమై మార్గశిర బహుళ త్రయోదశి చివరి రోజు వరకు షష్టిఏడు వారాలు జాతర సాగుతుంది. స్వామి వారికి ప్రీతికరమైన ఆది, బుధవారాల్లో జాతర భక్తులతో సందడిగా ఉంటుంది. భక్తులు మల్లన్నను దర్శించుకుని పట్నాలు వేసి బోనాలు సమర్పిస్తారు. స్వామివారి కళ్యాణం,దండి వారం, 9న సోమవారం నాగవెల్లి (పెద్దపట్నం), అగ్ని గుండాలు, 11నుంచి ప్రతి ఆది, బుధవారాల్లో జాతర ఉంటుంది. చివరి రోజు ఈనెల 30న సోమవారం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, చండిహవనం, పూర్ణాహుతితో జాతర ముగుస్తుంది. దండి వారంతో ఈనెల 30 వరకు జరిగే జాతర సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తుంది. జగిత్యాలలోని పాత బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో విక్రమ్, ఫౌండర్ ట్రస్టీ శాంతయ్య తెలిపారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బంది కలగనీయొద్దని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మల్లన్నపేటలోని మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.

# ఆ వార్తలే నిజమయ్యాయి..

## అక్కడే బాలకృష్ణ డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 గా వస్తోన్న ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. యూఎస్‌ఏలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై అధికారిక ప్రకటన జారీ చేశారు మేకర్స్. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న సాయంత్రం 6 గంటల నుంచి ఈవెంట్ జరుగనుంది. %ువఇుం ుతీబర్ జఖ ుష్ట్రమ్ఖ్తీవ% ఈవెంట్‌కు వేదిక కానుంది. మాస్ పేలుడును వీక్షించుకునే మిమ్మల్ని మీరు సన్నద్ధం చేసుకోండి.. అంటూ వార్తను అందరితో షేర్ చేసుకుంది బాలకృష్ణ టీం. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.






# ఓటీటీలోకి వచ్చేసిన సూర్య కంగువ

తమిళ అగ్ర కథానాయకుడు సూర్య ప్రధాన పాత్రల్లో నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ స్టూడియో గ్రీన్ అధినేత కేఈ జ్ఞానవేల్ ఈ సినిమాను నిర్మించగా.. సిరుత్తై శివ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద ఘోర పరజయం అందుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం విడుదల నెల కూడా కాకుండానే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. దిశా పటానీ, బాబీ డియోల్, యోగి బాబు కీలక పాత్రల్లో నటించగా.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రష్యాకు చెందిన కొందరు శాస్త్రవేత్తలు కొందరు పిల్లలను బంధించి, వారిపై ప్రయోగాలు చేస్తుంటారు. వారి నుంచి ఓ పిల్లాడు తప్పించుకోవడంతో ఈ కథ మొదలవుతుంది. తప్పించుకున్న పిల్లాడు ఫ్రాన్సిస్(సూర్య) దగ్గరకు చేరతాడు. ఆ పిల్లాడెవరో ఫ్రాన్సిస్‌కి తెలీదు. కానీ ఇబ్బందుల్లో ఉన్నాడని అర్థం చేసుకుంటాడు. రష్యన్ దుండగలు ఆ పిల్లాడ్ని వెంబడిస్తుంటారు. ఫ్రాన్సిస్ కాపాడుతుంటాడు. అసలు ఆ పిల్లాడెవరు? ఫ్రాన్సిస్ దగ్గరకే ఎందుకు చేరాడు? ఫ్రాన్సిస్‌కీ ఈ పిల్లాడికీ ఉన్న సంబంధం ఏంటి? అసలు 'కంగువ' అంటే ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.


# మూడు రోజుల్లో రూ.200 కోట్లు..
# బాలీవుడ్‌లో బీభత్సం సృష్టిస్తున్న పుష్ప 2..


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన క్రేజీ సీక్వెల్ పుష్ప 2 ది రూల్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుంది. ఈ సినిమా హిందీలో షారుఖ్ ఖాన్ జవాన్ పేరిటా ఉన్న రికార్డును బద్దలుకొట్టిన విషయం తెలిసిందే. హిందీలో జవాన్ సినిమా ఫస్ట్ డే రూ.65 కోట్ల కలెక్షన్స్ రాబట్టగా.. ఫస్ట్ రోజు ఆ రికార్డును అధిగమించాడు అల్లు అర్జున్. మొదటి రోజు రూ.72 కోట్ల కలెక్షన్లు రాబట్టిన విషయం తెలిసిందే. తాజాగా మూడో రోజు ఏకంగా రూ.74 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో మొదటి రోజు సాధించిన రూ.72 కోట్ల కలెక్షన్లు అధిగమించి తన రికార్డును తానే తిరగరాశాడు. దీంతో హిందీలో మూడు రోజుల్లో ఈ చిత్రం రూ.205 కోట్లు రాబట్టిన తొలి తెలుగు చిత్రంగా నిలిచింది. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 12000 వేలకు పైగా థియేటర్లలో విడుదలైన విషయం తెలిసిందే.




# అఫీషియల్..
# రష్మిక మందన్నా ది గర్ల్‌ఫ్రెండ్‌కు
# విజయ్ దేవరకొండ సపోర్ట్

పుష్ప 2 ది రూల్ సక్సెస్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తోంది నేషనల్ క్రష్, కన్నడ సోయగం రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ఈ భామ లీడ్ రోల్‌లో నటిస్తోన్న సినిమా ది గర్ల్‌ఫ్రెండ్ టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీకి స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ సపోర్ట్ ఇవ్వబోతున్నాడని ఇప్పటికే ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన బయటకు వచ్చింది. ఇప్పటికే అనౌన్స్‌మెంట్ వీడియో అందరి ఫోకస్ తన వైపు తిప్పుకుంటున్న రష్మిక ఇక టీజర్‌తో సందడి చేయనుంది. ఈ మూవీ టీజర్‌ను రౌడీబాయ్ రేపు (డిసెంబర్ 9)ఉదయం 11:07 గంటలకు లాంచ్ చేయనున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. బాయ్‌ఫ్రెండ్ విజయ్ దేవరకొండ రష్మిక టీజర్ లాంచ్ చేస్తుండటంతో అభిమానుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇంతకీ టీజర్‌ఎలాంటి కంటెంట్ ఉండబోతుందనేది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రంలో చికాగో భామ అనూ ఇమ్మాన్యుయేల్ కీ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నాడు.అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం అందిస్తుండటంతో ఆల్బమ్‌పై అంచనాలు ఆరీగానే ఉన్నాయి.



# హింస మా భాష కాదు..
# స్టన్నింగ్‌గా విజయ్ సేతుపతి
# విడుదల పార్ట్ 2 ట్రైలర్

కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ -విజయ్ సేతుపతి వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ విడుదల పార్ట్ 2 సూరి మరో ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సీక్వెల్‌లో మంజు వారియర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ప్రాంతం, జాతి, భాష అని జనాల్ని ఒకటిగా చేసే పని నేను మొదలుపెట్టినప్పుడు ఏర్పాటు చేసిన ఈ కులం, మతం, వేర్పాటు వాదం దేనితోను మీరు రాజకీయం చేయలేకపోయారు. అప్పుడు మొదలైందీ భయం అంటూ షురూ అయిన ట్రైలర్ హింస మా భాష కాదు.. కానీ ఆ భాష కూడా మాకు మాట్లాడం వచ్చనే డైలాగ్స్ వెనుక బడిన ప్రజల కోసం పోరాడే పెరుమాళ్ స్టోరీ నేపథ్యంలో సినిమా సీరియస్ ట్రాక్‌తో ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేసింది. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈ ఫ్రాంచైజీలో విజయ్ సేతుపతి గిరిజనులకు అండగా నిలిచే పెరుమాళ్ వాథియార్ పాత్రలో నటిస్తున్నాడు విజయ్ సేతుపతి. మక్కల్ సెల్వన్‌కు జోడీగా మంజువారియర్ నటిస్తోంది. అడవి బిడ్డలైన గిరిజనులకు, పోలీసులకు మధ్య నడిచే పోరాటం నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com